RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 00 | సంచిక: 0 | మంగళవారం, 03 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-



## హైదరాబాద్‌లో మరో ఎలివేటెడ్ కారిడార్..

- ఇక ఆ మార్గంలో దూసుకెళ్లిపోవచ్చు..
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రకారకాల చర్యలు
- ఇప్పటికే నగరంలోని రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణాలు
- ఇదే క్రమంలో పలు మార్గాల్లో ఎలివేటెడ్ కారిడార్‌లు నిర్మించ తలపెట్టింది.
- ఇందులో భాగంగానే.. ప్యారడైజ్ జంక్షన్ నుంచి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది.
- ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ మేరకు.. ఆయా రద్దీ మార్గాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. ఈ క్రమంలోనే.. వేగంగా గమ్యాలను చేసుకుంనేందుకు గానూ పలు మార్గాల్లో ఎలివేటెడ్ కారిడార్లను కూడా నిర్మిస్తోంది.

## హైదరాబాద్‌కు విశేష అతిథి..

# 'అంతా భగవంతుని ఆమోదమే'



- హైదరాబాద్‌కు విశేష అతిథి విచ్చేసింది.
- ఈ విశేష అతిథి ఆగమనంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం
- ఇదంతా ఆ భగవంతుని ఆమోదమే
- సీఎం రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ ట్వీట్
- అరుదైన పక్షి అతిథిగా విచ్చేసింది.
- శీతాకాలంలో ఐరోపా నుంచి దక్షిణాసియాకు వలస వచ్చే అరుదైన పక్షి అయిన రెడ్ బ్రెస్టెడ్ ఫ్లైక్యాచర్..

హైదరాబాద్ నగరమంటే ఓ కాంక్రీట్ జంగిల్ అని అంతా అనుకుంటారు. కానీ.. హైదరాబాద్ కూడా జీవవైవిధ్యం కలిగిన పర్యావరణహిత నగరమే. అందుకు సాక్ష్యమే.. హైదరాబాద్‌కు విచ్చేసిన విశేష అతిథి. నగరానికి వచ్చిన విశేష అతిథికి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్‌కం చెప్పారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా.. ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. ప్రకృతిని మనం జాగ్రత్తగా చూసుకుంటే.. ఆ ప్రకృతి మనల్ని అంతే జాగ్రత్తగా కాపాడుతుందని.. తాను ఎప్పుడూ నమ్ముతాననంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## అబ్బురపడేలా బాపూ ఘాట్


- 300 అడుగుల ఎత్తుతో గాంధీ విగ్రహం
- అతిపెద్ద వీల్ ఆఫ్ లైఫ్ జెయింట్ వీల్..!




తెలంగాణ ప్రభుత్వం మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు చేపట్టిన సంగతి తెలిసిందే. మూసీ మురికిని వదిలించి మంచినీరు పారేలా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అందుకు అనుగుణంగా చర్యలు సైతం చేపట్టారు

## మిస్టరీగానే నటి శోభిత ఆత్మహత్య కేసు

- పోలీసులకు చిక్కిన సూసైడ్ నోట్
- అందులో ఏముందంటే..?
- నటి శోభత ఆత్మహత్య కేసులో పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం.
- అందులో 'సూసైడ్ చేసుకోవాలంటే యూ కెన్ డూ ఇట్' అంటూ రాసుంది.
- దాని ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు.
- ఎవరిని ఉద్దేశించి శోభిత సూసైడ్ నోట్ రాసిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.




## హైదరాబాద్‌లో

# కల్తీ దందా

- రసాయనాలతో అల్లం వెల్లుల్లి పేస్ట్
- మాల్కాజిగిరి ప్రాంతంలో

కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును పోలీసులు సీజ్ చేశారు.



### అమ్మానాన్న నన్ను


## క్షమించండి

- నా బిడ్డ జాగ్రత్త..
- లవ్ మ్యారేజ్ చేసుకుని మీకు దూరంగా ఉంటున్నా.
- మొదట్లో ప్రేమగా చూసుకున్న నా భర్త.. ఇప్పుడు నన్ను చాలా వేధిస్తున్నాడు.
- ఇక నేను చనిపోతున్నా.
- అంటూ ఓ వివాహిత చివరి మాటలు.. కన్నీళ్లు పెట్టిస్తున్నాయి.

## ఆరోజే కాంగ్రెస్‌లోకి వస్తానన్నారు..

- తెరవెనుక సీక్రెట్ రివీల్ చేసిన ఎమ్మెల్యే..!
- తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి.
- అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.
- ఈ క్రమంలోనే.. మాజీ మంత్రి హరీష్ రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కీలక ఆరోపణలు చేశారు.
- గతంలో జరిగిన పలు విషయాలను శ్రీనివాస్ ప్రస్తావించారు.

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొందరు నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో.. తెరవెనుక జరిగే సీక్రెట్లను కూడా రీవిల్ చేస్తున్నట్టు తెలుస్తోంది.



ఈ క్రమంలోనే.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేసారు. కాళేశ్వర రావు కాస్త ఇప్పుడు కూలేశ్వర రావుగా మారిపోయారంటూ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సెటైర్లు వేశారు. హరీష్ రావు చేసిన కామెంట్లకు.. ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు.

# సంపాదకీయం

## హరిశ్చంద్రుడి కథాకమామిషు

పురాణాల ప్రకారం హరిశ్చంద్రుడు షట్చక్రవర్తులలో మొదటివాడు. ఈ చక్రవర్తి అస్తిత్వం లోని నిజానిజాలు ఏమైనా అన్ని భారతీయ భాషల్లోనూ హరిశ్చంద్రుని గురించి అనేక కావ్యాలు వచ్చాయి. తెలుగుకు సంబంధించినంత వరకు 15వ శతాబ్దిలో గౌరన రాసిన 'హరిశ్చంద్రోపాఖ్యానము' మొదటిది కాగా, 17వ శతాబ్దిలో రామరాజు భూషణుడు రాసిన 'హరిశ్చంద్ర నలోపాఖ్యానం' అనే కావ్యం రెండవది. ఆధునిక కాలంలో కందుకూరి వీరేశలింగం రాసిన నాటకం 1899లో వచ్చింది. ఒక నాటక కంపెనీ వాళ్లు శంకర కవి రాసిన హరిశ్చంద్రోపా ఖ్యానాన్ని నాటకీకరించమని కోరగా కందుకూరి రెండు వారాల్లో నాలుగు అంకాలు పూర్తి చేశారు. కానీ ఎందు చేతనో నాటక కంపెనీవాళ్లు ఆ నాటకాన్ని ప్రదర్శించలేదు. అసమగ్రంగా ఉన్న నాటకాన్ని కాకినాడ లోని మరో నాటక కంపెనీ వారి కోరిక మేరకు వీరేశలింగం పూర్తిచేయగా ఆ ఐదు అంకాల ఆ నాటకాన్ని ప్రదర్శించారు. బలిజేపల్లి లక్ష్మీకాంతం నాటకం వచ్చే వరకు కందుకూరి రాసిన నాటకమే తెలుగు ప్రాంతాల్లో ప్రదర్శింపబడేది. ఆంధ్ర వ్మాయ చరిత్ర ప్రకారం తెలుగులో వచ్చిన హరిశ్చంద్ర నాటకాలు 26గా గతంలో రికార్డు కాగా, ఈ విషయంలో పరిశోధన చేసిన డా. జ్యోతుల కృష్ణబాబు 50 నాటకాల్ని సేకరించాడు. హరిశ్చంద్ర నాటకంపై ఇంకా వాసా ప్రభావతి, పి.యస్.ఆర్. అప్పా రావు కూడా పరిశోధన చేశారు. "హరిశ్చంద్రుని కథ దాన్ని కల్పించిన నాటి జాతి హృద యానికి ప్రతిబింబం" అని గురజాడ అన్నారు. ఇది కేవలం కల్పిత కథగా గురజాడ భావించారని దీని అర్థం. అలాగే నార్ల వెంకటేశ్వరరావు కూడా 'నరకంలో హరిశ్చంద్రుడు' అనే తన 26 పేజీల నాటకానికి 36 పేజీల పీఠిక రాసి దీన్ని కల్పితగాథగా సశాస్త్రీయంగా నిరూపించే ప్రయత్నం చేశారు. ఐతరేయ బ్రాహ్మణం, రామాయణం, భారతం, భాగవతం, మార్కండేయ పురాణం, వాయుపురాణం, పద్మపురాణం, శివ పురాణం, దేవీ భాగవతం తదితర పురాణాల్లో హరిశ్చంద్రుని ప్రసక్తి వస్తుంది. ఈ పురాణాల ప్రకారం సత్యహరిశ్చంద్రుడు, అసత్య హరిశ్చంద్రుడు, రాజర్షి హరిశ్చంద్రుడు ముగ్గురు వేర్వేరు హరిశ్చంద్రులు కన్పిస్తారు. ఐతరేయ బ్రాహ్మణంలో ప్రస్తావనకు వచ్చిన హరిశ్చంద్రుడు సత్యవంతుడు కాదు. ఇతనికి వందమంది భార్యలున్నా సంతానం లేదు. నారదుని సలహాపై వరుణ దేవుణ్ణి ప్రార్థించి "నాకొక పుత్రుణ్ణి ప్రసాదిస్తే వాడిని యజ్ఞపశువుగా నీకు సమర్పిస్తానని" సంతానాన్ని పొందు తాడు. కాని వాగ్దానాన్ని నెరవేర్చకుండా వాయిదాలు వేస్తుండటంతో వరుణుడు కోపగించి ఇతనికి 'జలోదర' వ్యాధిని సంక్రమింప చేస్తాడు. చివరకు హరిశ్చంద్రుడి కొడుకు రోహితుడు ఒక బ్రాహ్మణ కుమారుణ్ణి నూరు ఆవులిచ్చి కొనుక్కొని తనకు బదులుగా అతణ్ణి బలి ఇవ్వటానికి పూనుకోగా దేవతలు ప్రత్యక్షమై ఆ బాలుణ్ణి రక్షించి హరిశ్చంద్రుడికి వ్యాధి నుంచి విముక్తి కలిగిస్తారు. హరిశ్చంద్రుని భార్య, కుమారుడి పేర్లలోనూ వివిధ పురాణాల్లో వ్యత్యాసాలున్నాయి. 'శివపురాణం' హరిశ్చంద్రుని భార్య సత్యవతి అని పేర్కొనగా, 'మార్కండేయ పురాణం' బ్య అని, గౌరన కావ్యం చంద్రమతి అని పేర్కొన్నాయి. మహాభారతంలో 'జోసీనరి' అని చెప్పబడింది. వంద మంది భార్యల్లో ఒక్కరి పేరు కూడా ఐతరేయ బ్రాహ్మణం చెప్పలేదు. తెలుగులో యక్షగానాలుగా, హరికథలుగా, వచన కావ్యాలుగా కూడా హరిశ్చంద్రుడి కథలు వచ్చాయి. విశ్వనాథ సత్యనారాయణ కూడా 'కావ్య %-% వేద హరి శ్చంద్ర నాటకములు' అని ఒక పుస్తకం వెలువరించారు. ఎన్ని నాటకాలున్నా తెలుగునాట బలిజేపల్లి లక్ష్మీకాంతం నాటకమే ప్రాచుర్యంలో ఉన్నది. అందులోని పద్యాలు ప్రజల నాలికలపై నాట్యమాడాయి. హరిశ్చంద్ర పాత్రధారులుగా బందా కనకలింగేశ్వరరావు, పూవుల సూర్యనారాయణ, చీమకుర్తి నాగేశ్వరరావు లాంటివారు విస్తృతంగా నటించినా అబ్బూరి వరప్రసాద్ అనే నటుడు హరిశ్చంద్రుని పాత్ర లోకి వచ్చిన 50వ దశకంలో బలిజేపల్లి వారి పద్యాలతో పాటు గుర్రం జాషువా స్మశాన వాటిక కావ్యం లోని 6 పద్యాల్ని కాటిసీనులో జొప్పించి పాడటం ప్రారంభించాడు. ఆ తర్వాత బండారు రామారావు అనే నటుడు వాటికి అద్భుతమైన బాణీలు సమకూర్చుకుని తెలుగు నాటక రంగంలో హరిశ్చంద్ర నాటకానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చాడు. "ఇచ్చోటనే సత్కవీంద్రుల కమ్మని కలము..."బీ "ఆకాశంబున కారుమబ్బులు ఆవరించె"బీ "ముదురు తమస్సులో మునిగిపోయిన..."బీ "ఇచట అస్పృశ్యత సంచరిం చుటకు తావే లేదు"బీ "ఎన్నో యేళ్లు గతించిపోయినవి గాని ఈ స్మశాన స్థలిన్"బీ "మొన్న మొన్ననే దేహంబోర్చి" %-%ఈ ఆరు జాషువా పద్యాలతో బలిజేపల్లివారి హరిశ్చంద్ర నాటకం మరింత సంపద్వంతమైంది. న అనుమతి లేకుండా తన కావ్యంలోని పద్యాలు వాడుకుంటున్నాడని కొంత ఆగ్రహం చెందిన జాషువా వినుకొండలో జరిగిన నాటక ప్రదర్శనకు ప్రేక్షకునిగా వెళ్లి బండారు రామారావు పాడిన పద్యాలు విని పరమానందం చెంది వేదికపైకి వెళ్లి "నా పద్యాలకు సార్థకత కల్పించావు. వాటిని నీ ఇష్టం వచ్చినట్లు వాడుకో" అని చెప్పాడట. బండారు రామారావు తర్వాతి కాలంలో హరిశ్చంద్ర పాత్ర ధారిగా వచ్చిన డి.వి. సుబ్బారావు ఈ పద్యాల బాణీని మరింత మెరుగు పరచటమేగాక ఆనాటికి ఉచ్చస్థితిలో ఉన్న తిరుపతి వెంకటకవుల పాండవోద్యోగ విజయాన్ని సైతం వెనక్కునెట్టి హరిశ్చంద్ర నాటకాన్ని ప్రథమ స్థానం లోకి తెచ్చాడు. డి.వి. సుబ్బారావు తర్వాత అతని మనుమడు జూనియర్ డి.వి. సుబ్బారావు కూడా ప్రస్తుతం ఆ పాత్రలో రాణిస్తున్నాడు. ఇంకా మారంరెడ్డి సుబ్బారెడ్డి, బండారు రవి కుమార్, సైదులు, చల్లా వెంకటేశ్వర్లు తదితర నటులు హరి శ్చంద్ర పాత్రలు ధరిస్తున్నారు. హరిశ్చంద్ర పాత్రధారి శ్రీకాకుళానికి చెందిన మంగాదేవిని ప్రత్యేకంగా పేర్కొ నాలి. స్త్రీ పాత్రల్ని పురుషులు ధరించటం చాలాసార్లు జరిగినా ఒక స్త్రీ హరిశ్చంద్ర పాత్ర ధరించటంతోపాటు ఖ్యాతినొందిన పురుష పాత్రధారుల కన్నా మిన్నగా పేరుపొందుతున్నది.

# మెచ్చుకున్నాడో, తిట్టాడో అర్థం కాలేదు!

నా మొదటి కవితా సంకలనం సందిగ్ధ సంధ్య 1988లో వచ్చింది. అందులో 15 కవితలున్నాయి. 'ఒక్క నేనే ఇన్ని ముక్కలు', 'హలోలు', 'ముల్లు' లాంటి కవితలు జనం లోకి బాగా వెళ్ళాయి. 'ఈ సంప్రదాయం మాకొద్దు' అనే కవితకి తాపీ ధర్మారావు అవార్డు వచ్చింది. అయినా కానీ సంకలనం వేసే ఆలోచన, చొరవా నాకు రాలేదు. "పుస్తకం వెయ్యాల్సిందే" అన్న ప్రతిపాదన తెచ్చింది పోనుగోటి కృష్ణారెడ్డి. ప్రచురణ బాధ్యత కూడా అతనే తీసుకున్నాడు. ఆరోజు అతను పట్టుబట్టి వుండకపోతే నాకున్న సంశయాలకి, బద్ధకానికి మొదటి పుస్తకం ఎన్నాళ్ళకి వచ్చేదో తెలియదు. సరే, పుస్తకం పేరు మొదట 'అల' అని అనుకున్నాం. "బాలేదు మరీ ఫ్లాట్‌గా వుంది" అన్నాడు అఫ్సర్. ముందుమాట ఎవరు రాయాలి అని ఆలోచన వచ్చేసరికి వేగుంట మోహన ప్రసాద్ గుర్తొచ్చారు. ఒక మిట్ట మధ్యాహ్నం ఎండలో వాళ్ళింటికి వెళ్ళి, పుస్తకం చేతిలో పెట్టి వచ్చేస్తుంటే, "ఆగమ్మా, ఆ ఫేన్ కింద కూచో? కవిత్వానికి అంత చెమట పడితే ఎలా" అని మందలించి కూచో పెట్టారు. మొహమాటంగా కూచు న్నాను. పుస్తకంలో కొన్ని పేజీలు తిరగేసి, "ఓహో, బాగా రాస్తున్నావు కంటిన్యూ చెయ్యి" అనగానే అంత పెద్ద కవి మెచ్చుకున్నాడన్న సంతోషమో కంగారో ఏమిటో గాని చేతిలో నీళ్ళ గ్లాసు ఒలికిపోయింది.

"సారీ సారీ సారీ" అంటూ తల వెనక్కి తిప్ప కుండా వచ్చేశాను. వారం రోజుల కల్లా 'మో' ఒక పెద్ద వ్యాసం అధివాస్తవిక ధోరణిలో రాశారు. "ఈయన తిడుతున్నారో, మెచ్చు కున్నారో చెప్పవా?" అని కొంత మందిని అడిగాను. "దటీజ్ మో" అన్నారు అందరూ. తిరువూరులో ఉన్న నేను పుస్తకం పని కోసం హైదరాబాద్ వచ్చినప్పుడల్లా ఆంధ్ర జ్యోతిలో కలిసే వాళ్ళం. కృష్ణారెడ్డి, అఫ్సర్, నేను, ఘంటసాల నిర్మల కలిసి ప్రూఫ్ రీడింగ్ చేశాం. కవర్ పేజీ కోసం చేతికి దొరికిన ఒక సముద్రం బొమ్మ సెలక్ట్ చేశాం. సముద్రం మీద వున్న సంధ్య ఉదయం అయితే బావుంటుందా సాయంత్రం అయితే బావుంటుందా అని మళ్ళీ సందేహం. చివరికి 'సందిగ్ధ సంధ్య' అని పెట్టేసాను. విజయవాడ బస్టాండ్ దగ్గర మమతా హోటల్‌లో ఆవిష్కరణ. సభకి పిలవడానికి పురాణం సుబ్రహ్మణ్య శర్మ దగ్గరికి వెడితే ఆయన ఎడా పెడా మెచ్చుకుని తను మాట్లాడతానని ప్రకటించారు. సభలో నండూరి సుబ్బారావు, పురాణం, పన్నాల సుబ్రహ్మణ్యం, తుర్లపాటి కుటుంబరావు గార్లు మాట్లాడారు. తర్వాత ఒకసారి ఏదో సభలో మో గారు కనిపించి "ఆ పుస్తకం పేరు భలే పెట్టావే, కవిత్వం కంటే నీకే బాగా మ్యాచవుతుంది" అన్నారు. అది కూడా పొగడ్తా తెగడ్తా అనేది అర్థం కాలేదు. మొత్తానికి ఆ చిన్న పుస్తకం చాలా గుర్తింపు తెచ్చిపెట్టింది. దాని స్ఫూర్తితో రెండేళ్లలోనే 'నడిచే గాయాలు' వేశాను.

# సర్కారుపై తిరుగుబాట్లు

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అధికారుల మీద జనం తిరగబడుతున్నారు. మొన్న లగచర్ల, నేడు దిలావర్‌పూర్. స్థలకాలాలు వేరైనా సమస్య ఒక్కటే. సర్కారులో కొరవడిన మానవీయ స్పర్శ ప్రజల కోపానికి కారణమని చెప్పక తప్పదు. తమ కష్టం చెప్పుకొంటే సర్కారు వింటుందన్న నమ్మకం లేకపోవడంతో జనం ఎటూ పాలుపోక తమ దగ్గరకు వచ్చిన అధికారులపై దాడులకు తెగబడుతున్నారు. అసలు నేరం సర్కారుదైతే అధికారులు బలిపశువులుగా మారుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అధికారుల మీద జనం తిరగబడుతున్నారు. మొన్న లగచర్ల, నేడు దిలావర్‌పూర్. స్థలకాలాలు వేరైనా సమస్య ఒక్కటే. సర్కారులో కొరవడిన మానవీయ స్పర్శ ప్రజల కోపానికి కారణమని చెప్పక తప్పదు. తమ కష్టం చెప్పుకొంటే సర్కారు వింటుందన్న నమ్మకం లేకపోవడంతో జనం ఎటూ పాలుపోక తమ దగ్గరకు వచ్చిన అధికారులపై దాడులకు తెగబడుతున్నారు. అసలు నేరం సర్కారుదైతే అధికారులు బలిపశువులుగా మారుతున్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీల కోసం భూముల సేకరణను వ్యతిరేకించిన రైతులు కలెక్టర్‌తో సహా అధికారగణాన్ని తరిమికొట్టారు. లగచర్ల ఓ వైపు రగులుతూ ఉండగానే.. ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడుతున్న నిర్మల్ జిల్లా రైతులు రోడ్డెక్కడమే కాకుండా, పర్యవసానాల గురించి ఆలోచించకుండా అధికారుల బృందంపై తిరగబడటం గమనార్హం. ఆర్డీవోను బాధితులు ఘెరావ్ చేయడం, నిర్బంధించడం, ఓ ప్రభుత్వ వాహనంపై దాడి కూడా చేయడం లగచర్లను అనివార్యంగా గుర్తుచేసింది. నాలుగు గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు వంటావార్పు చేస్తూ రోడ్డు మీదే బైఠాయించారు. వణికించే చలిలో అర్ధరాత్రి దాకా ఆందోళన కొనసాగించారంటే వారి తెగింపు ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. శాంతియుతంగా సాగాల్సిన నిరసనల్లో హింస తొంగిచూడటం సమర్థనీయం కాదు. అదేవిధంగా ఈ తరహా ఘటనలను ప్రభుత్వం కేవలం శాంతిభద్రతల సమస్యగానే చూడటమూ సరైనది కాదు. కానీ, సంయమనం లేని సర్కారు పోలీసు లాఠీనే ప్రయోగిస్తున్నది. గతంలో అల్లర్లు, లేదా దొమ్మీ జరిగినప్పుడు చిన్నచిన్న కేసులతో సరిపెట్టేది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు హత్యాయత్నం నేరం మోపేదాకా పోయింది. అర్ధరాత్రి, అపరాత్రి ఇండ్లల్లో దూరి మనుషులను పట్టుకుపోతున్నారు. పోలీసు స్టేషన్లలో చిత్రహింసలు పెడుతున్నారు. ఇలా అడ్డూఅదుపూ లేకుండా పోలీసు రాజ్యం చెలాయిస్తుంటే వామపక్షాల మాటేమో గానీ కనీసం పౌరహక్కుల సంఘాలూ ముందుకువచ్చి ఇది అన్యాయమని, అమాయకులను కడగండ్లపాలు చేయొద్దని ప్రభుత్వానికి హితవు పలకడం లేదు. ఈ పరిణామాలు గమనిస్తే ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చామని విస్మయం కలుగకమానదు. మాయదారి స్కీములు పెట్టి మోసకారి ఆఫర్లు ఇచ్చినట్టుగా గ్యారెంటీల పేరుతో ఊదరగొట్టి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ గుడ్డెద్దు జొన్నచేనులో పడ్డట్టుగా పాలన సాగిస్తున్నది. గమ్యం ఏమిటి? గమనం ఎలా ఉండాలి? అన్న ధ్యాస సర్కారుకు ఉన్నట్టు తోచడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది కావస్తున్నది. ఈ ఏడాది కాలంలో ఒక్క మంచి పని ఏదైనా చేశారా? అని గాలిస్తే మచ్చుకు కూడా కనిపించదు. హామీలు తుంగలో తొక్కి గ్యారెంటీలు గంగలో కలిపేశారు. ప్రజాసంక్షేమాన్ని పండబెట్టి, అభివృద్ధిని ఎండబెట్టారు. కాంగ్రెస్ మార్కు వసూళ్ల కోసం మూసీ నదిలో దేవులాడుతున్నారు. పేదరైతుల పచ్చని పొలాల్లో చిచ్చుపెడుతున్నారు. అనుభవం లేని, పాలన చేతగాని సీఎం రేవంత్ కుటుంబ పాలనకు తెరదీశారు. అన్న, తమ్ముడు, అల్లునికి రాష్ట్రాన్ని రాసిచ్చి ప్రజల పట్ల మాత్రం అయితే పరాకు కాకపోతే చిరాకు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. విసిగిపోయిన ప్రజలు తిరగబడుతున్నారంటే అందుకు బాధ్యత సర్కారుదే. విపక్షం రెచ్చగొట్టిందనే సాకులు ఎక్కువ కాలం నిలవవు. బీఆర్ఎస్ తన బాధ్యత మేరకు బాధితులకు సానుభూతి తెలిపి ఉండవచ్చు. సంఘీభావమూ ప్రకటించవచ్చు. కానీ, ప్రజాగ్రహం మాత్రం ఒకరు రెచ్చగొడితే వచ్చేది కాదు. పోలీసు లాఠీలు ఊపితే ఆగేది కాదు. అందలమెక్కించిన ప్రజలే అదను చిక్కితే కిందకు పడదోస్తారని కాంగ్రెస్ పాలకులు తెలుసుకోవాలి. నిప్పుతో చెలగాటమాడితే అసలుకే ముప్పు తప్పదని ప్రభుత్వం గుర్తిస్తే మంచిది.

# నిషిద్ధ స్వప్నం




బాల్య వివాహాలు చాలా పాతకాలం నాటి మాట. నేటికీ కొనసాగుతున్న తాజా అనాచారం. ఆడది అవనిలో సగం.. ఆకాశంలో సగం%ౌ% అని నిరూపించుకుంటున్న ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు %ౌ%కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిలబడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలు %ౌ%వివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతారని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పుగా మారతాయి. ఎదిగీ ఎదగని శరీరం, అవగాహనలేని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మారడం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం. 'మాకు ఈడు లేదు ఇగురం లేదు ఓ ఎమ్మాలో/ ఇంతలోనే పెళ్లి అంటారా?.. మా ఎమ్మాలో/ సంసారమీద సత్తువ ఉందా?.. ఓ ఎమ్మాలో/ నా బాల్యమంత బందీ జేస్తారా?.. ఓ ఎమ్మాలో/ వద్దే వద్దమ్మ నాకు బాల్య వివాహం బడి ఈడులోనే బండెడంత బాధ్యత భారం' అంటారో కవి. బాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా%ౌ% ఈ మూఢాచారం నేటికీ కొనసాగుతోంది. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్యమైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. 'బాల్యంలో/ బొమ్మకు అమ్మనయ్యానని సంతోషించాను/ ఇప్పుడు/ అమ్మనూ నేనే, బొమ్మనూ నేనే' అంటారు కవయిత్రి అంజన. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలికలు%ౌ% చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మానసిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అంటారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 18 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది.

2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి. 'ఆడదే ఆధారం/ మన కథ ఆడనే ఆరంభం/ ఆడదే సంతోషం/ మనిషికి ఆడదే సంతాపం' అంటాడో సినీ కవి. మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. 'ఇతిహాసపు చీకటి కోణం/ అట్టడుగున పడి కాన్పించని/కథలన్నీ కావాలిప్పుడు/ దాచేస్తే దాగని సత్యం' అంటారు మహాకవి శ్రీశ్రీ. ఆడబిడ్డను బతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం ఎగరనిద్దాం.

# ప్రత్యేక హోదా!

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో రాత పూర్వక హామీ లేనందున దీనిపై వ్యాజ్యంగా తీసుకోలేమని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం ధర్మం కాదు. ప్రత్యేక హోదా అంశం రెండు ప్రభుత్వాల పరిధిలోని విషయమని, ప్రభుత్వాలు ఏం చేయాలో కోర్టులు చెప్పలేవని పేర్కొనడం నిరాశ కలిగించింది. పార్లమెంట్‌లో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధినేత కెఏ పాల్ దాఖలు చేసిన పిల్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ప్రత్యేకహోదాపై మౌఖికంగానే కేంద్రం హామీ ఇచ్చిందని, రాతపూర్వకంగా లేనప్పుడు కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయని కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ప్రశ్నించడం తెంపరితనమే. అంతేగాక ఈ రాష్ట్ర ప్రజలను, వారి ఆకాంక్షలనూ తృణీకరించడమే ఔతుంది. పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రకటనకు విలువ లేదని వాదించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కూడా. వామపక్ష ఎంపిలతోపాటు బిజెపి సభ్యులు కూడా ప్రత్యేక హోదా కోసం ఆనాడు డిమాండ్ చేశారు.

నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రత్యేక హోదాపై పార్లమెంటులో ప్రకటన కూడా చేశారు. అప్పుడు రాత పూర్వక హామీ ఇవ్వలేదని, దానికి విలువ లేదని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పడం ముమ్మాటికీ విద్రోహమే! కమలనాథులకు ఇది వెన్నతో పెట్టిన విద్యని మరోమారు విదితమయింది.

# సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఎస్సై మృతి





ఫైల్ ఫోటో(ఎస్సై రుద్రారపు హరీష్)

ములుగు, తెలంగాణ సేన న్యూస్: సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఓ ఎస్సై ప్రాణాలు విడిచిన విషాద ఘటన ములుగు జిల్లా లో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రుద్రారపు హరీశ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఏటూరు నాగారం మండల పరిధిలోని ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలో ఉన్న ఓ రిసార్ట్ లో హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచాడు. ములుగు జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన భారీ ఎన్ కౌంటర్ తర్వాత వాజేడు ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతుంది, ఉన్నత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# చండూరు, తెలంగాణ సేన: కారింగు రవికి ఆయా పాఠశాల యజమాన్యాలు ఘనంగా సన్మానం.



సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో 23 వ సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి పోటీలు. గాంధీ, గీత, కేజీబీవి,మరియానికేటన్, కృష్ణవేణి పాఠశాల ల విద్యార్థులు. 6గురు గోల్డ్ మెడల్స్.ఐతరాజు జశ్వంత్, సంకోజు మణిదీప్, కారింగు మోక్షలక్ష్మి, కారింగు అభిరామ్, జన ఓమ్, కావలి శశాంక్. 9మంది సిల్వర్ సాధించారు. కారింగు అనురూప్, సంకోజు సాయి ప్రణయ్, నక్కపోతు శృతి, దోమలపల్లి వైష్ణవి, దోమల పల్లి క్రిష్, యశ్వంత్, భీమనపల్లి వీణ. గెలుపొందినోళ్లకు మాజీ మంత్రి సబిత ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పతకాలు అందించారు. పతకాలు సాధించిన విద్యార్థులను, జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కరాటే శిక్షకుడు కారింగు రవి నీ చండూర్ లోని ఆయా పాఠశాల యజమాన్యాలు ఘనంగా సత్కరించారు.



# హెచ్చరిక !

పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్నవారిపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపడం ఆందోళనకరం. జైలులో ఉన్న మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలంటూ ఖైబర్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి అలీ అమిన్ గండాపుర్, ఇమ్రాన్‌ఖాన్ భార్య బుష్రా బీబీ ఇచ్చిన పిలుపునందుకుని రాజధాని ఇస్లామాబాద్‌కు 'లాంగ్‌మార్చ్' నిర్వహించిన లక్షలాది మంది పిటిఐ మద్దతుదారులపై ప్రభుత్వం అడుగడుగునా నిర్బంధాన్ని ప్రయోగించింది.. వేలాది మంది నిరసనకారులను ముందస్తు అరెస్టులు గావించింది. షిప్పింగ్ కంటైనర్లు, కాంక్రీట్ బారికేడ్లతో ఎక్కడికక్కడ రహదారులను దిగ్బంధించింది. ప్రధాన రహదారులను మూసివేసింది.. మొబైల్, ఇంటర్నెట్ సేవలను బంద్ చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని నగరాన్ని షట్‌డౌన్ చేసింది. ఎంతగా నిర్బంధాన్ని ప్రయోగించినా, ఎన్ని అవరోధాలు కల్పించినా లెక్కచేయకుండా లక్షలాది మంది ఇస్లామాబాద్‌లోని డి చౌక్‌కు చేరుకున్నారు. అక్కడ కూడా ప్రదర్శన నిర్వహించకుండా అడ్డుకోవడంతో భద్రతా దళాలకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో భద్రతా సిబ్బందితో సహా ఆరుగురు చనిపోయారు. అదే రోజు రాత్రి పెద్దయెత్తున పిటిఐ మద్దతుదారులను అరెస్టు చేశారు. ఈ పరిణామాలతో తాత్కాలికంగా ఆందోళన విరమించుకుంటున్నట్లు జైలు నుంచి ఇమ్రాన్‌ఖాన్ ప్రకటించారు. నిరసనకారుల డిమాండ్లు మాత్రం నెరవేరలేదు. ప్రజాతంత్ర హక్కుల పట్ల పాక్ ప్రజల్లో ఆకాంక్ష ఎంత బలంగా ఉందో తెలియజేయడంలో పిటిఐ నిరసన సఫలమైంది. క్రికెటర్‌గా, పాకిస్తాన్‌కు ప్రపంచకప్‌ను అందించిన ఇమ్రాన్‌ఖాన్ సైనిక కుట్రలకు భయపడి ఇతర పాలకుల్లా దేశం వీడి పారిపోలేదు. వాటిని ఎదిరించి నిలిచినందుకు ఆయన మీద 150కిపైగా క్రిమినల్ కేసులు పెట్టి కటకటాల వెనక్కి నెట్టారు. ఐఎంఎఫ్ ఆర్థిక విధానాలతో ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తాన్‌లో రాజకీయ సంక్షోభం కూడా తలెత్తకుండా నివారించాల్సిన బాధ్యత పిఎంఎల్(ఎన్), పిపిపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపైన, సైన్యంపైన ఉంది. ప్రతిపక్ష నేతను విడుదలజేసేందుకు ప్రభుత్వం, సర్వాధికారిగా వ్యవహరిస్తున్న సైన్యం ససేమిరా అంటున్నాయి. ఇదే ప్రస్తుత పరిస్థితికి కారణం. సైన్యం మద్దతుతోనే ఇమ్రాన్ గద్దెనెక్కినప్పటికీ కొంతకాలం తరువాత తన అస్తిత్వాన్ని చాటుకునేందుకు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేందుకు యత్నించారు. ఈ ధిక్కారాన్ని సైన్యం సహించలేకపోయింది. అదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇమ్రాన్ చెలిమి చేయడం అమెరికాకు కోపం తెప్పించింది. అమెరికా సామ్రాజ్యవాదం, పాక్ సైన్యం కూడబలుక్కుని 2022లో ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కూలదోశాయి. ఇమ్రాన్‌ను జైలులో పెట్టాయి. ఆ పార్టీని నాశనం చేయాలని చూశాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'క్రికెట్ బ్యాట్' పై నిషేధం విధించాయి. ఎన్నికల్లో రిగ్గింగ్ వంటి పలు అక్రమాలకు సైన్యం పాల్పడింది.

# కాలుష్యాన్ని నియంత్రించాలి

ములుగు, తెలంగాణ సేన న్యూస్ : జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా ఉపా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్. పవన్ కుమార్ మరియు జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణదీర్ జిల్లా కార్యాలయ సిబ్బంది రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది , పాల్గొని ప్రతిజ్ఞ చేశారు . ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి మరియు , కాలుష్యము నుండి ప్రాణాలను రక్షించుకోవాలని పర్యావరణం మరియు మానవ ఆరోగ్యంపై దాని దుష్ప్రభావాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకుంటారనీ, మరియు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, వ్యర్థాల నిర్వహణ చెప్పటాలని, చెట్లను నాటే కార్యక్రమాలను చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు దుర్గారావు పూర్ణ సంపత్ రావు




అసంక్రమిత వ్యాధుల జిల్లా కోర్డినేటర్ వంగేటి వేంకటేశ్వర్లు,భూపాల్ రెడ్డి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# కొత్తపల్లిలో ప్రజాపాలన కళాప్రదర్శన



కొత్తగూడ, తెలంగాణ సేన న్యూస్ : మండలంలోని కొత్తపల్లిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన డిక్లరేషన్ లో భాగంగా సోనియమ్మ మాటఇచ్చిన 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒక పంచవర్ష ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా మేనిఫెస్టో ప్రకారంప్రకారం మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించారు మహిళలకు ప్రయాణం చేయుటకు ప్రభుత్వం రాగానే ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు 500 కు వంటగ్యాస్ సబ్సిడీ, ప్రతి నిరుపేద ఇంటికి 200 ఉచిత విద్యుత్, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, రానున్న రోజులు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు పెంపు, ఉద్యోగ అవకాశాలు కల్పించారు రానున్న రోజుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నారు, మహిళలతో పాటు వీరికి ప్రధానంగా ఉపయోగపడే వ్యవసాయపంట అనుగుణంగా ఒక ప్రణాళికను తీసుకొని రైతులకు ప్రాథమిక కల్పించారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన వారందరికీ ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ, వరి ధాన్యము సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతుతో పాటు అది క్వింటాకు 500 బోనస్ ఇప్పటికే పడింది, సంక్రాంతి తర్వాత సర్వే ప్రకారం అర్హులైన వారందరికీ రైతుబంధు రైతుబీమా వర్తింపు ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు సంక్షేమ పథకాలు నిధులు కేటాయించి అతి త్వరలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయవడును ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం యువత సన్మార్గంలో నడవాలని డ్రగ్స్ నిషేధానికి కొనసాగిస్తుంది గుట్కా గంజాయి కల్తీ మద్యం బ్రౌన్ షుగర్ అనేక రకాలైన మత్తుపదార్థాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సవాల్ గా తీసుకొని దీనికి కారణమైన వారందరినీ చట్టపరంగా తగు శిక్ష పడుతుందని హెచ్చరించారు మహిళలకు కుట్టు మిషన్లు,చిన్నారులకు పాఠశాలలో మెస్ బోనస్ కల్పించారు రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్న బియ్యం భోజనాన్ని సౌకర్యాలు కల్పించనున్నారు దీనికి సంబంధిత బియ్యం తెలంగాణలో మన రైతులు పండించిన బియ్యాన్ని కేటాయించనున్నారు కెసిఆర్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పుకు ప్రతినెల 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ మాట ఇచ్చిన ప్రకారం అన్ని హామీలు నెరవేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు ఏడాదిలోనే 830 కోట్ల రూపాయలు సీఎం సహాయం 1,66 లక్షల కుటుంబాలను ఆదుకున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో నిరుపేదలు అప్పుల పాలు కావద్దని సర్కారీ వైద్యం ప్రతి ఒక్కరికి నమ్మకం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని రూ 10 లక్షలకు పెంచారు ప్రతినెల సగటున 76 కోట్లు ఖర్చు చేస్తున్నారు వైద్య శాఖలో 7774 ఉద్యోగాలను ఏడాదిలోపే భర్తీ చేశారు మరో 6,470 పోస్టుల భర్తీ ప్రత్యేక కొనసాగుతుందని గత ప్రభుత్వం జీవోలు ఇచ్చి చేతులు దులుపుగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 8 మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చారు అదనంగా 400 ఎంబిబిఎస్ సీట్లు మన పిల్లలకు వచ్చాయన్నారు ఏడాదిలోపే 16 నర్సింగ్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చాము అని తెలిపారు త్వరలో 28 పారామెడికల్ కాలేజీలను ప్రారంభం చేయబోతున్నామని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థల దీటుగా నాణ్యత కోరిన విద్యను అందించాలని ఉపాధ్యాలను కోరారు ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలను కళా ప్రదర్శనలు కొత్తగూడ మండలం కొత్తపల్లిలో ప్రదర్శించారు ఈ ప్రదర్శనలో రవీందర్ గౌడ్ మేరుగు , సత్యనారాయణ కొలిశెట్టి, యుగంధర్ దర్శనం నరేష్ ఆరేపల్లి, ప్రవీణ్ కుమార్ దేశెట్టి యాకూబ్ షా వాలి ఎండి కీర్తి కొదుమూరి రాజ్యలక్ష్మి వజ్జ రోజా డాంగి పాల్గొన్నారు.

# ఉత్తమ ఎన్సిసి ఏఎన్ఓ గా విజ్ డమ్ హై స్కూల్ ఉపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్

వరంగల్, తెలంగాణ సేన న్యూస్ : ఎన్సిసి డేను పురస్కరించుకొని ఎన్సీసీ ట్రూప్స్ ను సమర్థవంతంగా నిర్వహించిన 10 (%ు%) బెటాలియన్ అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ (థర్డ్ ఆఫీసర్) పి ప్రశాంత్ కుమార్ కు ఉత్తమ ఎన్సిసి ఏఎన్ఓ గా ఎంపిక చేసినట్లు ఎన్సిసి10 (%ు%) బెటాలియన్, వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై తెలిపారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 10 (%ు%) బెటాలియన్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఏఎన్ఓ ప్రశాంత్ కుమార్ గారిని హన్మకొండలోని ఎన్సిసి కార్యాలయంలో ఈ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఎస్ఎం ప్రేమ్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి మరియు ఇతర ఏఎన్ఓ లు పాల్గొన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందిస్తూ, దేశభక్తితో పాటు వివిధ రకాల సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రస్థాయి లో ప్రతిభను కనబరచి పాఠశాల పేరుని ఇనుమడింపజేసిన విజ్ డమ్ హై స్కూల్ ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ పి ప్రశాంత్ కుమార్ ని మండల విద్యాశాఖాధికారి సారయ్య గారు, స్కూల్



డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# సీపీఎం జిల్లా మహాసభల జయప్రదానికి సహకరించిన వారందరికి ప్రత్యేక ధన్యవాదములు




నర్సంపేట, తెలంగాణ సేన న్యూస్ : ఈనెల 29 30 తేదీలలో నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సిపిఎం వరంగల్ జిల్లా 20వ మహాసభలకు సహాయ సహకారాలు అందించిన వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు అన్నారు స్థానిక సిపిఎం కార్యాలయంలో నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో వరంగల్ జిల్లా మహాసభలు 1995 సంవత్సరంలో దాదాపు 30 సంవత్సరాల తర్వాత నర్సంపేట పట్టణంలో నిర్వహించడం జరిగింది, ఈ వరంగల్ జిల్లా 20వ మహాసభలు అంగరంగ వైభవంగా విజయవంతంగా జరుపుకోవడం జరిగింది, ఈ జిల్లా మహాసభలకు సహాయ సహకారాలు అందించిన ప్రజలకు వ్యాపారస్తులకు, మున్సిపల్ అధికారులకు, పోలీసులకు, పత్రిక విలేకరులకు పార్టీ సానుభూతిపరులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని అందుకోసం ఈ మహాసభలు వేదిక అయ్యాయని రాబోవు కాలంలో నర్సంపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టులకీ పూర్వ వైభవం తీసుకురావడం కోసం ఈ మహాసభల ఉత్సాహంతో కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య కోరబోయిన కుమారస్వామి నమిండ్ల స్వామి, పరికి మధుకర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ కందికొండ రాజు, బోడిగే సమ్మయ్య,కలకోట అనిల్, ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి గంగరపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల మీద బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలి



ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు, తెలంగాణ సేన న్యూస్ : రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచన మేరకు ములుగు జిల్లా కేంద్రంలో ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాతూ నిన్న ఉదయం ములుగు మండలం జాకారం లోని బాలుర గురుకులంలో %దీ=వా% పార్టీకి చెందిన కొందరు నాయకులు పబ్లిసిటి హడావిడి చేశారు గురుకులం మీద ఏదో దండ యాత్ర చేసి విధంగా సుమారు 50 మందికి పైగా గురుకులంలోని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేశారుబి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏదో చేస్తున్నారని మేము కూడా చేస్తే వాళ్ళ దగ్గర మెప్పు పొందవచ్చని నిన్న హడావిడి చేయడం జరిగింది. ఈ రోజు మేము ప్రత్యక్షంగా తనికి చేసి ప్రిన్సిపాల్ తో మరియు విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్న విషయం ఏమిటంటే బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన రాకేష్ రెడ్డి,నాగజ్యోతి గారు ఇంకా కొందరు నేతలు గురుకులం ప్రిన్సిపాల్ గారితో అమర్యాదగా ప్రవర్తించారని విద్యార్థులను ప్రేరేపించి మరి గురుకులంలో వసతులు సరిగా లేవని చెప్పాలని ఒత్తిడి చేశారని అన్నారు.గత 10 సంవత్సరాలు ఉన్నది మీ ప్రభుత్వమే కానీ ఏ ఒక్క రోజు అయినా గురుకులాలను పట్టించుకున్న పాపాన పోలేదు మీకు అనుకూలంగా ఉన్న వాళ్ళనే గురుకులాల్లో నియమించి అవినీతికి పాల్పడ్డారు అక్కడ కావాలని వారు చేస్తున్న వింత ప్రవర్తనను చూసి ప్రిన్సిపాల్ తన ఫోన్ లో ఫోటో తీసే ప్రయత్నం చేయగా వారి ఫోన్ లాక్కుని ఫోన్ లో ఫోటోలను డిలెట్ చేయడం జరిగింది అని ప్రిన్సిపాల్ చెప్పారు కానీ మంత్రి సీతక్క గారు గతంలో ఎంఎల్ఏ గా ఉన్నప్పుడే జిల్లాలోని అన్ని గురుకులాల్లో పర్యటించి వారి సమస్యల గురించి గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మళ్ళీ ఇప్పుడు మంత్రి సీతక్క గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చలు జరిపి గురుకులాల్లో 40 శాతం కాస్మొటిక్ డైట్ చార్జీలు పెంచడం జరిగింది దాని వల్ల గతంలో కంటే ఇప్పుడు సంతృప్తిగా ఉన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కాస్మొటిక్ డైట్ చార్జీలు పెంచడం వల్ల మాకు గతంలో కంటే ఇప్పుడు కావలసిన సదుపాయాలు మేరుగుపడ్డాయని విద్యార్థులు సంతోషంగా చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కావాలని ప్రభుత్వం మీద మంత్రి సీతక్క మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీరు ఇప్పటికైనా అతి ఉత్సాహాన్ని తగ్గించుకుని మెలగాలని హెచ్చరించారు మీరు ప్రభుత్వం మీద గాని సీతక్క మీద గాని తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు ఇలాంటివి మళ్ళీ పునరావృతం అయితే రోడ్ల మీద తిరిగే పరిస్థితి ఉండదు అని మీడియా సాక్షి గా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి గారు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏళ్లావుల అశోక్ యాదవ్,సీనియర్ నాయకులు శంకర్ చారి ,జిల్లా నాయకులు ,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రపంచ ఎయిడ్స్ డే, ర్యాలీ




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా డిగ్రీ కళాశాల %చీూ% యూనిట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థులు కలిసి ఎయిడ్స్ డే కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ %ణతీ.దీ%. రేణుక ర్యాలీని ప్రారంభించగా %చీూ% సంధాన కర్త %జష్ట్ర%. వెంకటయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఎయిడ్స్ మహమ్మారిని మానవ సమాజం నుండి పారద్రోలాలంటే యువత కీలక పాత్ర పోషించాలని, మరియు ఎయిడ్స్ రోగాన్ని ద్వేషించాలి కానీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను కాదని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ర్యాలీలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, సంపత్, రమేష్, జీవవేణి, శేఖర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

# బొగ్గారపు దయానంద్ ను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్యాత్మిక ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ వ్యాపార రాజకీయం లో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్సీ దయానంద్ ను, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించడం జరిగిందని అన్నారు

తెలంగాణ సేన



# ఎంజాయ్ చేద్దాం రండి

## కరపత్రం ఆవిష్కరణ

బాలాజీ నగర్/సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ : ఈ బిజీబిజీ జీవితంలో మన ఆయుషు దినదిన గండంగా మారింది. వాతావరణ కాలుష్యం తిని తిండి తాగే నీరు పీల్చే గాలి వలన అనేక జబ్బులు పాలైతే .మన పిల్లలు ఇప్పుడు ఉన్న పరిస్థితులలో వాళ్లంతట వాళ్ళు అనేక జబ్బులు తెచ్చుకుంటున్నారని ప్రజా కళాకారుడు, క్రాంతి కళాబృందం వ్యవస్థాపకులు వి. వెంకటాచారి ఆవేదన వ్యక్తం చేశారు. “ముఖ్యంగా యువకులు చెడు దారి పట్టిన సందర్భాలు మనం చూస్తున్నాం.వరద రాకముందే కట్ట వేసుకున్నట్టు . దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దినట్టు నేటి యువతరాన్ని కాపాడుకుందాం. మత్తుమందు మాదక ద్రవ్యాలకు బానిసలై బంగారం లాంటి జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంటున్నారు ఈ అలవాటు వల్ల అనేక కుటుంబాలు ఆగమవుతున్నాయి చిన్న పిల్లలపై అఘాయిత్యాలు దొంగతనాలు తల్లిదండ్రులను హింస పెట్టడం లాంటి నీచమైన సాంస్కృతికి తెరలేపుతున్నారు” కాబట్టి జీవితంలో ఎంజాయ్ అంటే ఏందో చెప్పుదాం రండి డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జవహర్ నగర్ లో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాల పక్కన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెంకటాచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హైదరాబాద్ ఫోక్ సింగర్



ఏ క్లైమేట్ వారి బృందంతో మిమ్మల్ని అందరిని అలరించే హైదరాబాద్ ఫోక్ సాంగ్స్ ఉంటాయి క్రాంతి కళాబృందం కళాకారుల చేత లేటెస్ట్ జానపద గేయాలు ఆటపాట మాట ఉంటాయి. ఈ కార్యక్రమాన్ని అన్ని పార్టీల వాళ్లు ప్రజా సంఘాల నాయకులు అధికారులు అనధికారులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామని క్రాంతి కళాబృందం వ్యవస్థాపకులు వి వెంకటాచారి తెలియజేసారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వెంకటాచారి మంగళంపల్లి తిరుపతి ఎన్ ఆంజనేయులు కోదూరి శ్రావణ్, బబ్లు భానుచందర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా దాసరి మమత



మేడ్చల్, తెలంగాణ సేన : తెలంగాణ అంబేద్కర్ సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా దాసరి మమతని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంతక ముందు మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా పనిచేసిన మమతను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. మహిళా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని రాష్ట్రమంతటా మహిళా కమిటీలు వేసి సంఘానికి సేవ చేయాలని సంఘ నియమ నిబంధనలు పాటించి ముందుకు పోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర కమిటీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి ,ప్రధాన కార్యదర్శి ముత్యాల జంగయ్య, ఏ నూతల నాగేష్, ఏర్పుల శ్రీశైలం, నందు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి సి ఎల్ యాదగిరి గారు, గద్దర్ అన్న అభిమాన సంఘం కన్వీనర్

# ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు క్షమాపణ లు చెప్పాలి

**- గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర దాగి ఉంది**

**- ఎమ్మెల్యే మందుల సామేలు**

నల్గొండ, తెలంగాణ సేన న్యూస్: వెనుక బడిన,బడుగు బలహీన వర్గాల విద్యార్థి లోకానికి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ద్రోహిగా మారారని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ పిల్లలే గురుకుల విద్యాలయాల్లో చదువుతున్నారని,వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమర్ ఐపిఎస్ కొలువును వదులుకుని, అట్టడుగు వర్గాల పేద విద్యార్థులకు న్యాయం చేస్తానని,గురుకులాల సెక్రటరీ పదవిని చేపట్టి,తనకు నచ్చిన వాళ్ళకే గురుకులాల్లో కొలువులు ఇప్పించి,లక్షల మంది విద్యార్థుల జీవితాలను మోసం చేసిండని ఎమ్మెల్యే అన్నారు. పదవిలో ఉన్నన్ని రోజులు కే సి ఆర్ కి తొత్తుగా మారి,నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడానికి బీ ఆర్ ఎస్ తో కలిసి గురుకులాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కు కుట్ర చేస్తున్నారని, విద్యార్థులకు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి క్షమాపణలు చెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ అనతి కాలంలోనే విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థి లోకానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉందన్నారు. 300 మంది విద్యార్థులు ఉండే కెజిబీవి పాఠశాల లో డ్రైనేజి,టాయిలెట్స్,వాటర్ సింక్ మొదలగునవి పరిశీలించగా అపరిశుభ్రంగా ఉ



ండటంతో ప్రిన్సిపాల్ ఉమాదేవి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా కే జీ బీ వి కి కేటాయించిన 16 లక్షల రూపాయల నిధులను ఉపయోగించడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు ఆమె వ్యవహార శైలి బాగలేదని, ప్రిన్సిపాల్ ఉమాదేవిని తక్షణమే సస్పెండ్ చేయాలని సంబంధిత జిల్లా విద్యాధికారి కి ఫోన్ ద్వారా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ సత్య నారాయణ,ఐబీ ఎఈ రాములు, తహసీల్దార్ పి. యాదగిరి,మండల విద్యాధి కారి ఎం. సైదులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,గూని వెంకటయ్య,బండపల్లి కొమరయ్య,నోముల జనార్దన్, భూపతి అంజయ్య, చింత ధనుంజయ,వడ్లకొండ పరమేష్,బోడ అరుణ్ కుమార్,వేముల గోపినాథ్,,తోటకూరి పరశు రాం,మంగదుడ్ల శ్రీనివాస్, పుల్లూరి దేవేందర్ , బొడ్డు నగేష్,కర్నాటి కృష్ణ,రాజు బొల్లికొండ గణేష్ ,, దేవరకొండ జయరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ‘ఓయో’లో డ్రగ్స్ పార్టీ.. కొరియోగ్రాఫర్ అరెస్టు

హైదరాబాద్, తెలంగాణ సేన :మాదాపూర్ ఓయో రూమ్‌లో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. డ్రగ్స్ పార్టీలో కొరియోగ్రాఫర్ కన్హా మహంతి పట్టుబడ్డారు. కన్హమహంతితో పాటు ప్రముఖ ఆర్కిటెక్ట్ ప్రియాంక రెడ్డిని కూడా పోలీసులు పట్టుకున్నారు.. ప్రియాంకరెడ్డి ఇచ్చిన పార్టీలో కన్హా మహంతి పాల్గొన్నట్లు తెలుస్తోంది. ప్రముఖ టీవీ షోలలో కన్హా మహంతి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ప్రముఖ డ్యాన్స్‌షోలలో చాలా కాలం పాటు పనిచేసిన కన్హా మహంతి



పలుమార్లు విజేతగా నిలిచారు. మహంతి, ప్రియాంక రెడ్డి బెంగళూరు నుంచి డ్రగ్స్ తెచ్చి పార్టీ చేసుకుంటున్నట్లు సమాచారం. పార్టీలో పాల్గొన్న నలుగురిని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు.పార్టీ జరిగిన ప్రదేశం నుంచి ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు మరో రెండు రకాల డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని దివ్యాంగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అంతా చేయూత నివ్వాలని పిలుపు నిచ్చారు. విభిన్న ప్రతిభావంతులు ఏ రంగంలో వున్నా వారిని ప్రోత్సహించాలని కోరారు. అంగ వైకల్యంతో కుమిలిపోవాల్సిన అవసరం లేదని, తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులను అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం అందుకుని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు సీతక్క.

## నామినేటేడ్ పోస్టులపై కసరత్తు

# మరో 15 రోజుల్లో ప్రకటన

అమరావతి, తెలంగాణ సేన : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం అమరావతిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. కాకినాడ పోర్ట్‌లో రేషన్ బియ్యం కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై వీరిద్దరు ప్రధానంగా చర్చించారు. దీనిపై త్వరలో ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఈ అంశంపై మంగళవారం జరిగే కేబినెట్‌లో చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తుంది. అలాగే రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి అమరావతి పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఇటీవల ఢిల్లీ వేదికగా చోటు చేసుకున్న కీలక పరిణామాలపై వీరు చర్చించారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలో త్వరలో నాలుగో జాబితా విడుదలపై కసరత్తు చేస్తున్నారు. అందులోభాగంగా పలువురి పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మూడు జాబితాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావు లేకపోవడంతో నాలుగు జాబితా సైతం కష్టపడి పని చేసిన వారికి పదవులు కేటాయించాలని వీరిద్దరు ఒక నిర్ణయానికి



వచ్చినట్లు తెలుస్తుంది. మరో 15 రోజుల్లో నాలుగో జాబితా విడుదల చేసే అవకాశముంది. కాకినాడ పోర్ట్ నుంచి ప్రజా పంపిణి బియ్యం స్మగ్లింగ్ అవుతున్న నౌకను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా సీజ్ చేయించారు. ఈ నేపథ్యంలో ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ అంశంపై వైసీపీ నేతలు పేర్ని నాని, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బియ్యం అక్రమ రవాణా విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయిన విషయం విధితమే. తాజాగా వీరి భేటీలో ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ మూడు పార్టీలకు చెందిన ఆశావహులు.. ఎన్నికల బరిలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో వారికి నామినేటేడ్ పదవులు కేటాయిస్తామని.. ముందే పార్టీల అధినేతలు హామీ ఇచ్చారు. దీంతో ఈ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. దీంతో నామినేటేడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసింది. నాలుగో జాబితా విడుదలకు రంగం సిద్ధం చేస్తుంది..

# గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

## -సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, గత వైఫల్యాలను సరిదిద్దుకుంటూ ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో చేసిన పనులను గమనిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళతామో అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటేలా 7, 8, 9 తేదీల్లో తెలంగాణ అవతరణ ఉత్సవాలు, మొదటి



సంవత్సర విజయోత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. నెక్లెస్ రోడ్డులో ఆ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే తెలంగాణ కార్నివాల్‌లో అందరూ పాల్గొని ఆస్వాదించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మార్గ్, హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాల్లో ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రంలో 16 నర్సింగ్ కాలేజీలు, 28 ప్రభుత్వ పారా మెడికల్ కాలేజీలను వేదిక నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో 32 ట్రాన్స్‌జెండర్ (మైత్రి ట్రాన్స్ క్లినిక్స్) క్లినిక్కులను ఈ వేదిక నుంచి ప్రారంభించారు. కొత్తగా నియమితులైన 422 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలు అందించారు. అంతకుముందు 200 పైచిలుకు అంబులెన్స్‌లకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ... ఈ తెలంగాణ సమాజమే మా కుటుంబం అని భావించి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోపే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేయడంపై విడమరిచి చెప్పారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పొలిటికల్ రిహాబిలిటేషన్ సెంటర్‌గా మార్చదల్చుకోలేదు. అదొక ఉన్నతమైన సంస్థ. అందుకే పూర్తిగా ప్రక్షాళన చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఏడాదిలో పేదల వైద్యానికి రికార్డు స్థాయిలో 835 కోట్ల రూపాయలు అందించాం. గత ప్రభుత్వం 450 కోట్ల రూపాయలకు మించి ఖర్చు చేయలేదు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే వైద్య ఆరోగ్య శాఖలో 14 వేలకు పైచిలుకు నియామకాలు పూర్తి చేయడమే కాకుండా ఆరోగ్య తెలంగాణగా మార్చడానికి సంబంధిత శాఖ మంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అభినందించారు.

### ఉద్యమపథంలో ఆ ముగ్గురు ముసలోళ్ళు నవయవ్వనులై కదంతొక్కిన నిన్నటి అపురూప దృశ్యం యువ, నవ ఉద్యమ తరానికి ఆదర్శప్రాయం.

ఢిల్లీని ముట్టడించిన చరిత్రాత్మక రైతాంగ పోరాటాన్ని ప్రారంభించి నాలుగేళ్లు నిండిన సందర్భాన్ని పురస్కరించుకొని నవంబర్ 26 తేదీన కార్పొరేట్ వ్యతిరేక పోరాట దినంగా జరపాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్ణయించిన విషయం తెల్సిందే. రాజ్యాంగ అవతరణకు సరిగ్గా ఆరోజే 75 ఏండ్లు నిండిన సందర్భాన్ని కూడా జోడించి పై దేశవ్యాప్త పిలుపునిచ్చాయి. ఆ పిలుపులో భాగంగా విజయవాడ లో కూడా నిన్న ప్రదర్శన జరిగింది. అందులో ఏఏ ఉద్యమ సంస్థల నుండి ఎవరెవరు పాల్గొన్నారనే వివరాలు తెలిపే న్యూస్ పోస్ట్ కాదిది. ఎనిమిది పదులు నిండిన కురువృద్ధులైన ఓ ముగ్గురు రైతు ఉద్యమ నేతలు నిన్నటి ప్రదర్శన అగ్రభాగాన నవ యవ్వనోత్తేజంతో పాల్గొన్నారు. వారు ప్రదర్శించిన ఉద్యమ పటిమకి సంబంధించిన అపురూప దృశ్యంపై ప్రతిస్పందన ఇది. నేటి యువ, నవ ఉద్యమ తరానికి ఆదర్శప్రాయమది. ఆ దృష్ట్యా ప్రచారార్హత గల అంశంగా భావించి ఉద్యమ శ్రేణుల దృష్టికి తెచ్చే ఓ చిన్న ప్రయత్నమిది. ఒకరు మాజీ శాసనసభ్యునిగా, మాజీ మంత్రిగా సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉండి, %ాఖవీ ూ్రా% రాష్ట్ర రథసారధిగా కీలక బాధ్యతల్ని చేపట్టిన ప్రముఖ రైతునేత వడ్డే శోభనాద్రీశ్వరరావు గారు. మరొకరు ప్రముఖ వామపక్ష నేత, అఖిల భారత రైతు సంఘం (%ూా×ఖూ%) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా, %ూ్రా% రాష్ట్ర %ాఖవీ%-ట్రేడ్ యూనియన్ల సమన్వయ వేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులుగా కీలక బాధ్యత చేపట్టిన ప్రముఖ రైతు ఉద్యమ నేత కేశవరావు గారు. ఇంకొకరు 1940 లలోనే రాష్ట్ర రైతు సంఘం నేతగా, ఉమ్మడి సిపిఐ లోక్ సభ సభ్యునిగా గుర్తింపు పొందిన విప్లవ కమ్యూనిస్టు నేత అమరజీవి కొల్లా వెంకయ్య గారి కొడుకుగానే కాకుండా, విశాఖ ఉక్కు ఉద్యమ కాలంలో రాష్ట్ర విద్యార్థి ఉద్యమ కీలక నేతగా, ప్రస్తుతం గుంటూరు జిల్లా, నల్లమడ ప్రాంత ప్రముఖ రైతు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన డాక్టర్ కొల్లా రాజమోహన్ గారు. పైన పేర్కొన్న ముగ్గురిలో మొదటి రైతు ఉద్యమ నేత వయస్సు 82 వ సంవత్సరం. రెండవ రైతు ఉద్యమ నేత వయస్సు 84వ సంవత్సరం. మూడవ రైతు ఉద్యమ నేత వయస్సు 83వ సంవత్సరం. అనారోగ్యంతో దేహవ్యవస్థ సహకరించక పోయినా, చాలా కాలంగా ప్రదర్శనలు, సభల్లో వెనుదీయని ఉత్సాహంతో చక్రాల కుర్చీ సాయంతో సైతం వడ్డే గారు చురుకుగా పాల్గొంటున్న విషయం రాష్ట్ర ఉద్యమ వర్గాలకు తెల్సిందే. నిన్న కూడా ప్రదర్శన అగ్రభాగాన చక్రాల కుర్చీతో తొణికిసలాడే తనదైన నవ యవ్వనోత్తేజంతో పాల్గొన్నారు. మిగిలిన ఇద్దరు వృద్ధ రైతు నేతలు స్వయంగా పాదచారులుగా నిన్నటి సుదీర్ఘ ప్రదర్శనలో పాల్గొన్నారు. పై ముగ్గురూ శారీకంగా ఎనబై ఏళ్ళు దాటిన కురువృద్ధులే. కానీ మానసికంగా ఇరవై ఏళ్ల లోపు నూనూగు మీసాల కుర్రాళ్ళ వలె నవ యవ్వనంతో పాల్గొన్నారు. ఇది నేటి ఉద్యమ తరానికి ఆదర్శం. స్ఫూర్తిదాయకం. నిన్నటి దృశ్యం చూసిన తర్వాత శ్రీశ్రీ రచించిన కొంతమంది కుర్రవాళ్లు..... గీతం గుర్తుకు వచ్చింది. ఔను, శరీరాల్ని సైతం జయించే అద్భుతశక్తి కొన్నిసార్లు మనస్సులకు ఉంటుంది. కదన కుతూహలంతో పరవళ్లు త్రొక్కే యవ్వన భావాల్ని అడ్డుకునే శక్తి వయస్సులకు ఉండదని ముగ్గురు ముసలోళ్లు నిరూపిస్తున్నారు. ఆ ముగ్గురు నేటి యువ ఉద్యమ శ్రేణులకి బోధించే పాఠమిది. నేడు దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాల్ని కార్పొరేట్లు తమ కోరల్లో చేజిక్కించుకుంటున్న వేళ, ఫాసిజం పడగవిప్పి బుస కొడుతున్న ప్రమాదకర వేళ, నేటి యువతరం పై చరిత్ర అదనపు బాధ్యత మోపుతున్నది. ఇలాంటి వేళ, ముగ్గురిని స్ఫూర్తిదాతలుగా ఎంచుకొని ముందడుగు వేద్దాం.

**ఇఫ్టూ ప్రసాద్ (పిపి)**

# మెనూ పాటించకపోతే చర్యలు

మోత్కూరు, వలిగొండ, మోటకొండూరు, డిసెంబరు 2 వసతిగృహాలు, పాఠశాలల్లో మెనూ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్నరెడ్డి అన్నారు. మోత్కూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల, బీసీ బాలుర హాస్టళ్లను సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్నశివారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సరుకులను, వంట గదిని, వండిన ఆహార పదార్థాలను ఆమె పరిశీలించారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని వారెన్లను ఆదేశించారు. హాస్టల్ గదులను, వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వార్డెన్లు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భోజనం ఎలా ఉం టుందని, మెనూ ప్రకారం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ జిల్లా అధికారి బి.యాదయ్య, మోత్కూరు ఎస్ఐ డి.నాగరాజు, హాస్టల్ వార్డెన్ రాజాలుభాయి ఆమె వెంట ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్నరెడ్డి అన్నారు. వలిగొండ, మోటకొండూరు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల మధ్నాహ్న భోజనం, లోతుకుంట గ్రామంలోని కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేజీబీవీలో నాణ్యమైన కూరగాయలు సరిగ్గాలేవని, కూరగాయలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా మోటకొండూరులోని మహాత్మా జ్యోతిబాపూలే బాలిక ల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు, బి య్యం, పప్పు,కూరగాయల నిల్వ గదిని పరిశీలించారు. ఆమెవెంట డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, డీఈవో సత్యనారాయణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్‌రెడ్డి, ఎంఈవోలు భాస్కర్, రఘురామ్‌రెడ్డి, ఎస్‌వో దుర్గ, ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌కు విశేష అతిథి.. 'అంతా భగవంతుని ఆమోదమే'

ఇది రైతు విజ్ఞత అంటూ అభివర్ణించారు. భవిష్యత్తు తరానికి వారసత్వంగా అందించే నీటి వనరులు, పర్యావరణ సంపదను సంవత్సరాల పాటు నాశనం చేయగా.. గత కొన్ని నెలలుగా తాము ఆ సరస్సుల ఆక్రమణలను నిలిపివేస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకృతి మనకు వెంటనే ప్రతిఫలాన్ని ఇస్తుందని చెప్పుకొచ్చారు. హైడ్రా ద్వారా పునరుద్ధరించబడిన అమీన్‌పూర్ సరస్సులో కనిపించిన 12-సెంటీమీటర్ల రెడ్ బ్రెస్టెట్ ఫ్లైక్యాచర్.. తామ ప్రభుత్వం సరైన మార్గంలోనే వెళ్తున్నామని చూపిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ సరస్సులో ఫ్లైక్యాచర్ కనిపించటం భగవంతుని ఆమోదం లాంటిదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు.. హైదరాబాద్‌కు ఫ్లైక్యాచర్ వచ్చినట్టుగా ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని సీఎం షేర్ చేసుకున్నారు. అయితే.. హైదరాబాదులో చెరువులు, కుంటల పరిరక్షణే లక్ష్యంగా.. రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ హైడ్రా.. చెరువులు, కుంటల్లో నిర్మించిన ఆక్రమణలను నిర్ధాక్షిణ్యంగా తొలగించటమే కాకుండా.. అభివృద్ధికి నోచుకోని, ఆధరణ కరువైన, కనమరుగవుతున్న చెరువులు, కుంటలను అభివృద్ధి చేస్తూ.. వాటికి పూర్వవైభవం తీసుకొచ్చే పనికి శ్రీకారం చుట్టంది. ఇందులో భాగంగానే.. అమీన్ పూర్ చెరువును కూడా అభివృద్ధి చేసింది. దీంతో.. అమీన్ పూర్ చెరువుకు పూర్వవైభవం రావటమే కాకుండా.. జీవ వైవిధ్యం కూడా తిరిగి సంతరించుకుంది. ఇందుకు నిదర్శనమే.. ఫ్లైక్యాచర్ లాంటి అరుదైన జాతి పక్షులు ఇక్కడికి విచ్చేయటమే. అయితే.. అంతరించిపోతున్న జాతికి చెందిన ఈ రెడ్ బ్రెస్టెడ్ ఫ్లైక్యాచర్ అమీన్ పూర్ చెరువులో కనిపించటం సర్వత్రా ఆకర్షణీయంగా మారింది. ఇది దాదాపుగా 12 సెంటీమీటర్ల పొడవుండే చిన్న పక్షి కాగా.. శీతకాలంలో తెలంగాణకు విచ్చేసిన ప్రత్యేక అతిథిగా చెప్తున్నారు. ఈ పక్షులు ఐరోపా నుంచి దక్షిణాసియాకు వలస వస్తుంటాయి. ముఖ్యంగా.. శీతాకాలంలో హైదరాబాద్ అమీన్‌పూర్ సరస్సు వలస పక్షులకు గమ్యస్థానంగా మారటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అమీన్‌పూర్ సరస్సు ఒకప్పుడు ఫ్లెమింగో పక్షులతో పాటు ఇతర జాతి పక్షులకు కూడా ఆవాసంగా ఉండేదని చెప్తున్నారు. కానీ మారిన వాతావరణ పరిస్థితులు, ఆక్రమణలు, ఇలా రకరకాల కారణాలతో కొన్నేళ్లుగా పలు పర్యావరణ సవాళ్లను అమీన్ పూర్ చెరువు ఎదుర్కొంది. కాగా.. హైడ్రా రాకతో ఈ చెరువుకు మరోసారి పునరుజ్జీవం వచ్చినట్లైంది.

# అమ్మా నాన్న నన్ను క్షమించండి...

ప్రాణానికి ప్రాణంగా ప్రేమించింది. తనను కూడా ప్రాణంగా చూసుకుంటాడని నమ్మింది. కన్నవారిని వదిలేసి మరీ.. మనసిచ్చినవాడితో వెళ్లిపోయి.. అతన్నే పెళ్లి చేసుకుంది. వాళ్లిద్దరి ప్రేమకు గుర్తుగా.. ఓ బాబు కూడా జన్మించాడు. అంతా బాగానే సాగుతోందనుకున్నారు అంతా. కన్నవారిని వదిలివెళ్లినా సరే.. మనసైనోడిని పెళ్లి చేసుకుని సుఖంగా ఉంటే అంతే చాలని అనుకున్నారు ఆమె సన్నిహితులు. ఇంతలో ఏమైందో ఏంటో తెలియదు కానీ.. ఉన్నట్టుండి అందరినీ షాక్‌కు గురిచేస్తూ.. కఠిన నిర్ణయం తీసుకుంది. "అమ్మానాన్న.. నన్ను క్షమించండి.. ప్రేమ వివాహం చేసుకుని మీకు దూరంగా ఉన్నా.. మొదట్లో ఎంతో ప్రేమగా చూసుకున్న మా ఆయన.. ఇప్పుడు మాత్రం నిత్యం వేధిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేకపోతున్నా.. నేను చనిపోతున్నా.. నా బిడ్డను మీరే జాగ్రత్తగా చూసుకోండి".. అంటూ సెల్ఫీ వీడియో తీసుకుని మరీ ఆ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. కన్నీళ్లు పెట్టిస్తున్న ఈ విషాదకర ఘటన.. పెద్దపల్లి జిల్లాలో జరిగింది. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ ఆటోనగర్‌లో నివసిస్తున్న నరేందర్ (32), గోదావరిఖనికి చెందిన దేవర కొండ దీప్తి ఇద్దరూ ప్రేమించుకోగా.. 2021లో పెళ్లి చేసుకున్నారు. వీరి ప్రేమ వివాహానికి గుర్తుగా ఒక బాబు కూడా జన్మించాడు. నరేందర్, దీప్తి దంపతులు.. అన్నపూర్ణ కాలనీలోని ఒక అద్దె ఇంట్లో ఉంటున్నారు. దీప్తిని ప్రేమ వివాహం చేసుకున్న నరేందర్.. తన తల్లిదండ్రులను కాదనుకుని తనవెంట వచ్చిన భార్యను ప్రేమగా చూసుకున్నాడు. ఇంతలో ఏమైందో తెలియదు కానీ.. కొన్ని రోజుల తర్వాత కట్నం తీసుకు రావాలంటూ దీప్తిని వేధించటం మొదలుపెట్టాడు. ఇదే విషయంలో ఇద్దరు మధ్య చాలా సార్లు గొడవలు జరిగినా.. అందరినీ కాదనుకొని ప్రేమించిన వాడితో వచ్చేసింది కాబట్టి.. తన భర్త వేధిస్తున్నాడని చెప్తే.. ప్రేమించినోడే కావాలనుకుని, కన్నవారిని కాదనుకుపోయి.. ఇప్పుడేం ముఖం పెట్టుకుని వాచ్చవంటూ తిరిగి తననే తిడతారన్న భావనతో.. భర్త పెట్టిన బాధలను పంటిబిగువనే అదిమిపట్టుకుని పైకి నవ్వుతూనే సంసారాన్ని సాగించింది దీప్తి. కానీ.. భర్త వేధింపులు రోజురోజుకు పెరిగిపోవటంతో.. ఎవరికీ చెప్పుకోలేక, ఆ బాధలు భరించలేక.. తాను ఒంటరిగా మిగిలిపోయాననే భావన కుమిలిపోయేలా చేసింది. ఈ క్రమంలోనే.. శనివారం (నవంబర్ 30) రోజు రాత్రి కూడా భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో.. తీవ్ర మనస్తాపానికి గురైన దీప్తి.. కఠిన నిర్ణయం తీసుకుంది. తాను ఇన్ని రోజులు పంటిబిగువన దాచుకున్న దుఃఖాన్ని జనాలకు చెప్పేసి తనువు చాలించాలని నిర్ణయించుకుంది. తన భర్త తీవ్రంగా వేధిస్తున్నాడని.. అందుకే చనిపోతున్నానని.. సెల్ ఫోన్‌లో సెల్ఫీ వీడియో తీసుకుని.. ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఉరేసుకున్న దీప్తిని గమనించిన నరేందర్ తన మిత్రుల సాయంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే చాలా ఆలస్యమైపోయింది. దీప్తి ప్రాణాలు వదిలినట్టుగా వైద్యులు నిర్ధారించారు. ఈ సమాచారం అందుకున్న దీప్తి తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ రోధించారు. తన బిడ్డను నరేందరే చంపేసి.. ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని.. దీప్తి తండ్రి దివాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఘటనపై అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని గోదావరిఖని ఏసీపీ రమేశ్, సీఐ ప్రవీణ్, ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు.

# హైదరాబాద్‌లో కల్తీ దందా

ప్రజల ప్రాణాలకు ఏమైతే ఏంటి.. మాకైతే కాసులు కావాలి. ఇలా ఉంది కొందరు వ్యాపారుల పరిస్థితి. కాసులకు కక్కుర్తి పడుతున్న కొందరు వ్యాపారులు రోజూ ఉపయోగించే వంటింటి ఉత్పత్తులను కల్తీ చేస్తున్నారు. నూనెలు, కారం, పసులు, అల్లెం వెల్లుల్లి ఇలా ప్రతిదాన్ని కల్తీ చేస్తున్నారు. ప్రమాదకర రసాయనాలతో వాటిని తయారు చేసి బ్రాండెడ్ స్టిక్కర్లు అంటించి మార్కెట్ అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా.. రసాయనాలతో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్న స్థావరంపై మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. చెన్నాపురం దేవేందర్‌నగర్‌లోని ఓ ఇంట్లో అక్రమంగా కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. మహ్మద్ హతుల్లా (25) అనే వ్యక్తి ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్నారు. ప్రమాదకర రసాయనాలతో అల్లంవెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్నట్లు పోలీసుల తనిఖీల్లో గుర్తించారు. సుమారు 1000 కేజీల వరకు సిద్ధం చేసిన అల్లం వెల్లుల్లి పేస్టును, రసాయనాలను సీజ్ చేశారు. 50 కేజీల డబ్బాలు 6, అరకిలో ఉండే 183 డబ్బాలు, 332 కిలో డబ్బాలు, 5 కేజీల డబ్బాలు 35లను సీజ్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. బ్రాండెడ్ స్టిక్కర్లు అంటించి హోల్‌సేల్ మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్‌పల్లిలోనూ ఇటీవల భారీ ఎత్తున కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును అధికారులు పట్టుకున్నారు. బోయిన్‌పల్లిలోని రాజరాజేశ్వరి నగర్‌లోని ఓ ఫ్యాక్టరీలో 'సోనీ అల్లం వెల్లుల్లి పేస్ట్' పేరుతో రసాయనాలు ఉపయోగించి కల్తీ అల్లం పేస్టు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో 1500 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుబడింది. మరో నాలుగున్నర లక్షలు విలువ చేసే మెటీరియల్ సైతం అధికారులు సీజ్ చేశారు. ఈ కల్తీ వ్యవహారంలో పోలీసులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. అక్రమంగా రసాయానాలతో కల్తీ చేసే ఈ అల్లం వెల్లుల్లి పేస్టును నగరంలోని హోటల్స్‌కు సప్లయ్ చేస్తున్నట్లు గుర్తించారు. తక్కువ ధరకే వస్తుండటంతో హోటల్ యజమానులు ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టు వైపు మ్నొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.

# ఆ రోజే కాంగ్రెస్‌లోకి వస్తానన్నారు..

హరీష్ రావు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేశారని.. ఆది శ్రీనివాస్ ఆరోపించారు. అప్పుడు సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డిని సీక్రెట్‌గా కలిసి.. తాను కాంగ్రెస్‌లోకి వస్తానంటు బతిమాలుకున్నారని కామెంట్ చేశారు. హరీష్ రావు చేస్తున్న ప్రయత్నాలు తెలియటంతో.. కేసీఆర్ కూడా ఆయనను దూరం పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ దూరం పెట్టటంతో.. కనీసం హరీష్ రావు వార్తలు కూడా మీడియాలో రాలేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావుకు అన్ని తెలిసినా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించిన ఆది శ్రీనివాస్.. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే అర్హత హరీష్ రావుకు ఎక్కడిదని మండిపడ్డారు. హరీష్ రావు మార్ఫింగ్ సినిమా చూపిస్తున్నాడని.. బీఆర్ఎస్ సినిమా అయిపోయిందంటూ చమత్కరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎపిసోడ్ నడుస్తోందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇస్తున్న మద్దతును చూసి హరీష్ రావు కండ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో రైతులకు రూ.80 వేల కోట్లు వేశామని హరీష్ రావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని.. కానీ తాము మాత్రం 10 నెలల్లోనే రూ.22 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేశామన్నారు ఆది శ్రీనివాస్. రైతులపై కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ హక్కు ఉందని.. వాగులు, వంకలు, కొండలు, కొనలకు గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వేసిందని ఆరోపించారు. ఈసారి.. కౌలు రైతులకు కూడా బోనస్ ఇచ్చామని శ్రీనివాస్ తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరలను పంట చేలల్లో బెదురుకు వాడిన విషయం మర్చిపోవద్దని.. గత పదేండ్లలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ చేసిన కుటుంబ సర్వే లాభం ఏంటి? అని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకులు బీసీ కుల గణనకు అనుకూలమా.. వ్యతిరేకమా అన్న విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## కెసిఆర్ ఓ వేగు చుక్క.

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి%% కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోమన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవని ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

# హైదరాబాద్‌లో మరో ఎలివేటెడ్ కారిడార్..

ఇందులో భాగంగానే.. ఎన్‌హెచ్ 44లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. కాగా.. ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే.. ప్యారడైజ్ ఎలివేటెడ్ కారిడార్ కోసం కావాల్సిన భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు ప్రాజెక్టుకు అవసరమైన 62,152 చదరపు గజాల (12.84 ఎకరాలు) స్థలాన్ని సేకరించేందుకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ భూములను తిరుమలగిరి మండలం భోలక్‌పూర్, తోకట్ట, సీతారాంపురం, బోవెన్‌పల్లి గ్రామాల పరిధిలోని భూములను సేకరించేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టయింది. అయితే.. ప్రాజెక్ట్ కోసం సేకరించాల్సిన భూమిలో మతపరమైన నిర్మాణాలు, స్మశాన వాటికలు, విద్యా సంస్థలు, నివాస అపార్ట్‌మెంట్లు చాలా ఉండటంతో.. అధికారులకు పెద్ద సవాలుగా మారింది. 294.81 గజాల విస్తీర్ణంలో ఉస్మానియా పీజీ కాలేజీ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఓపెన్ ల్యాండ్ ఉండగా.. 4475.50 గజాల స్థలంలో ముస్లిం స్మశాన వాటిక, 3954.40 గజాల్లో మరో స్మశాన వాటిక, 1968.10 గజాల విస్తీర్ణంలో పోలీస్, ఎస్‌పీహెచ్ఎస్ పోర్ట్ ఆఫీస్, బోవెన్‌లోని ఓడరేవు క్రికెట్ క్వార్టర్స్, జడ్‌పీహెచ్ఎస్ మైదానాలు ఉన్నాయి. వీటితో పాటు.. పలు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లు, కమర్షియల్ బిల్డింగులు కూడా ఉండటం గమనార్హం.

# అబ్బురపడేలా బాపూ ఘాట్

మూసీ నది అభివృద్ధి కార్పొరేషన్, హైడ్రా, హెచ్‌ఎండీఏ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్.. ఇలా అన్ని శాఖల సమన్వయంతో మూసీకి పునరుజ్జీవం తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా.. మూసీ ఒడ్డున అతిపెద్ద గాంధీ విగ్రహం ప్రతిష్ఠించనున్నట్లు సీఎం వెల్లడించారు. బాపూ ఘాట్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల వరకు 21 కి.మీ. మేర నది పునరుజ్జీవం పేరుతో అభివృద్ధికి ప్రతిపాదించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు సిద్ధమైంది. గోదావరి నది నుంచి మళ్లించే నీటితోపాటు మూసీ, ఈసీ నదుల నీళ్లు బాపూ ఘాట్ వద్ద కలుస్తున్నందున.. దీనిని త్రివేణి సంగమంగా అభివృద్ధి చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. బాపూ ఘాట్ అభివృద్ధికి ప్రభుత్వం రెండు డీపీఆర్‌లు సిద్ధం చేసినట్లు సమాచారం. బాపూ ఘాట్ వద్ద భూసేకరణ కోసమే రూ.700 కోట్ల -రూ.800 కోట్ల వరకు వ్యయం చేయాల్సి వస్తుందని అంచనా వేస్తున్నారు. కాగా, బాపూ ఘాట్ వద్ద 300 అడుగుల ఎత్తుతో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. అతిపెద్ద వీల్ ఆఫ్ లైఫ్ (జెయింట్ వీల్) సైతం నిర్మించేందుకు సిద్ధమయ్యారు. త్రికోణ పేరుతో అంతర్జాతీయ స్థాయి ధాన్య కేంద్రం, ది స్టాట్యూ ఆఫ్ పీస్, ట్రినిటీ పేరుతో వెల్‌నెస్ విలేజ్, బ్రిడ్జ ఆఫ్ రికవరీ, త్రివేణి, దిన్యూ గురుకుల, బ్రిడ్జి ఆఫ్ డిస్కవరీ.. ఇలా పలు రకాల నిర్మాణాలను అధికారులు ప్రతిపాదించారు. సింగపూర్‌లోని ఫ్లైయర్ జెయింట్ వీల్ 165 మీటర్ల ఎత్తు ఉండగా.. దుబాయ్ ఐ జెయింట్ వీల్ 250 మీటర్ల ఎత్తులో ఉంది. బాపూ ఘాట్ వద్ద నిర్మించే వీల్ ఆఫ్ లైఫ్‌ను ఇంకా ఎత్తుతో నిర్మించాలనేది ప్రభుత్వ ప్రతిపాదన. త్వరలోనే అందుకు సంబంధించిన డీపీఆర్ పూర్తవుతుందని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా, బాపూ ఘాట్ వద్ద మూసీ ప్రాంత అభివృద్ధికోసం ఇటీవల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ కలిశారు. 222.27 ఎకరాల రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ఈ విషయంలో రక్షణశాఖ నుంచి సానుకూలత వ్యక్తమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మిస్టరీగానే నటి శోభిత ఆత్మహత్య కేసు

కన్నడ నటి శోభిత సూసైడ్ కేసు ఇంకా మిస్టరీగానే ఉంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని శ్రీరామ్ నగర్ కాలనిలో ఓ అపార్ట్‌మెంట్‌లో నవంబర్ 30న రాత్రి ఆమె సూసైడ్ చేసుకుంది. ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మరుసటి రోజు ఉదయం భర్త తలుపులు తెరిచి చూడగా.. ఆమె ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని ఎంక్వైరీ ప్రారంభించారు. అయితే భార్యాభర్తల మధ్య ఎలాంటి విబేధాలు లేవని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. కన్నడ నటి శోభిత సూసైడ్ కేసు ఇంకా మిస్టరీగానే ఉంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని శ్రీరామ్ నగర్ కాలనిలో ఓ అపార్ట్‌మెంట్‌లో నవంబర్ 30న రాత్రి ఆమె సూసైడ్ చేసుకుంది. ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మరుసటి రోజు ఉదయం భర్త తలుపులు తెరిచి చూడగా.. ఆమె ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని ఎంక్వైరీ ప్రారంభించారు. అయితే భార్యాభర్తల మధ్య ఎలాంటి విబేధాలు లేవని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. శోభిత డిప్రెషన్‌లో ఆత్మహత్య చేసుకుందా..? లేక ఇతర కారణాలతో సూసైడ్ చేసకుందా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. భర్త సుధీర్ రెడ్డితో పాటు ఇంటి చుట్టుపక్కల వాళ్ల స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు.

మ్యాట్రిమోనీ శోభిత ప్రొఫైల్ చూసి సుధీర్ రెడ్డి మ్యారేజ్ ప్రపోజ్ చేసినట్లు తెలిసింది. పెళ్లి తర్వాత ఆమె సీరియల్స్, సినిమాల్లో నటించడం మానేసిన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా, శోభిత ఆత్మహత్య చేసుకున్న ఇంట్లో పోలీసులకు సూసైడ్ నోట్ లభించింది. అందులో 'మీరు సూసైడ్ చేసుకోవాలని అనుకుంటే యు కెన్ డు ఇట్' అని రాసి ఉంది. ఆమె ఎవర్ని ఉద్దేశించి అలా రాసారన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఆత్మహ్యతకు మందు ఆమె ఎవరెవరితో మాట్లాడరన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. శోభిత మృతికి డిప్రెషన్ కారణమా..? సీరియల్స్‌కు దూరంగా ఉండటమా..? అనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కన్నడ సినీ పరిశ్రమకు చెందిన శోభిత.. అటు కన్నడతో పాటు ఇటు తెలుగులోనూ పలు సీరియల్స్‌లో నటించారు. బ్రహ్మగంతు, నినిదలే సీరియల్స్ ద్వారా కన్నడలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఫస్ట్ డే ఫస్ట్ షో అనే సినిమాలోనూ నటించింది. సీరియల్స్ ద్వారా ఫ్యామిలీ ప్రేక్షకులకు దగ్గరైన శోభిత.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న సుధీర్ రెడ్డిని వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత సీరియల్స్, సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే సూసైడ్ చేసుకొని ప్రాణాలు తీసుకుంది.

# ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీల చెలగాటం



దేశంలోని ప్రయివేటు వైద్య బీమా కంపెనీలు పాలసీదారులతో చెలగాటం అడుతోన్నాయి. బీమా ఇచ్చే సమయంలో క్యాష్‌లెస్, మొత్తం మేమే భరిస్తామని చెప్పుతూ పాలసీలు చేపిస్తున్నాయి. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో పాలసీదారు అనారోగ్యంతో హాస్పిటల్ పాలు అయితే చెల్లింపుల్లో కొసర్లు, కోతలు పెడుతున్నాయి. మొత్తం బిల్లింగ్‌లో 80 శాతం లోపే భరిస్తున్నాయి. మిగితా మొత్తం భారం పాలసీదారులపై పడేస్తున్నాయి. దేశంలోని 20 ప్రయివేటు వైద్య బీమా కంపెనీలు 2023లో 80 శాతం లోపే క్లయిమ్ మొత్తం చెల్లింపులు చేశాయి. అంటే హాస్పిటల్‌లో రూ.1 లక్ష బిల్లు అయితే కేవలం రూ.80వేలు మాత్రమే చెల్లించాయి. మిగితా రూ.20వేలు పాలసీదారు చెల్లించాల్సి వచ్చింది. వైద్య బీమా చెల్లింపులు, పరిష్కారాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగైన పనితీరును కనబర్చాయి. గరిష్టంగా 98 శాతం మేర చెల్లింపులు చేసిన సంస్థలు ఉన్నాయి. ఇన్సూరెన్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబిఎఐ) రిపోర్ట్ ప్రకారం.. ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ మాత్రం ఏకంగా 98.74 శాతం మొత్తం చెల్లిస్తూ టాప్‌లో ఉండటం విశేషం. మరో పిఎస్‌యు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కూడా సగటున 97.35 శాతం మొత్తాన్ని చెల్లించింది. ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో సగటున 71.35 శాతం మొత్తం క్లెయిమ్ చెల్లింపులు చేసింది. ఐసిఐసిఐ లంబార్డ్ 63.98 శాతం చెల్లించగా.. ఈ రంగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న స్టార్ హెల్త్ మాత్రం 54.61 శాతం క్లెయిమ్ చెల్లింపులు చేయడం గమనార్హం. ఆరోగ్య బీమా వ్యాపారంలోని 29 బీమా సంస్థలలో కేవలం నాలుగు బీమా కంపెనీలు మాత్రమే 2023 సంవత్సరంలో 90 శాతం కంటే ఎక్కువ క్లెయిమ్ చెల్లింపు నిష్పత్తిని (క్లెయిమ్‌ల సంఖ్యపై) కలిగి ఉన్నాయి. దాదాపు పది బీమా సంస్థలు 80 శాతం కంటే తక్కువ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి.ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ క్లెయిమ్ చెల్లింపుల నిష్పత్తిలో 95.04 శాతంతో ముందంజలో ఉంది. ఆదిత్య బిర్లా హెల్త్ 94.52 శాతం, ఇఫ్కో టోకియో 91.70 శాతం, బజాజ్ అలియాంజ్ 90.29 శాతంతో క్లెయిమ్ చెల్లింపు నిష్పత్తులతో ముందు వరుసలో ఉన్నాయి. ప్రయివేటు బీమా కంపెనీలు క్లెయిమ్ చెల్లింపుల్లో 5-18 శాతం వరకు నిరాకరిస్తున్నాయి. 2022-23లో సాధారణ, ఆరోగ్య బీమా సంస్థలు 2.36 కోట్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను పరిష్కరించాయి.

# తాకట్టు చెరలో స్వర్ణం



ఎన్నో ఆశలు, సంతోషాలతో కొనుక్కునే స్వర్ణం తాకట్టు పడుతోంది. దేశంలో తగ్గిన ఆదాయాలు, భారీగా పెరిగిన ఖర్చులు పసిడి తనఖాకు దారితీస్తున్నాయి. ఏడాది కాలంలో అమాంతం పెరుగుతోన్న వ్యయాలను తట్టుకోవడానికి ప్రజలు ఉన్న బంగారాన్ని భారీగా కుదువ పెట్టేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ కాలంలో పసిడి అప్పులు ఏకంగా 50.4 శాతం ఎగిసి రూ.1,54,282 కోట్లకు చేరాయి. 2024 మార్చి ముగింపు నాటికి ఈ రుణాల విలువ రూ.1,02,562 కోట్లుగా ఉంది. విద్య, వైద్యం, వ్యక్తిగత, వ్యవసాయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రజలు బంగారం రుణాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీంతో బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సి)లు అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. పసిడి రుణాలకు డిమాండ్ పెరగడానికి ప్రజలు ఆర్థికంగా దెబ్బతినడమే ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో వ్యక్తిగత రుణాలు 5.6 శాతం పెరిగాయి. గృహ రుణాలు 12.1 శాతం పెరిగి రూ.28.7 లక్షల కోట్లకు చేరాయి. క్రెడిట్ కార్డులపై రుణాలు 9.2 శాతం పెరిగి రూ.2.81 లక్షల కోట్లకు చేరాయి. అన్‌సెక్యూర్డ్ రుణాలు 3.3 శాతం తగ్గాయి. తొలి ఏడు నెలల్లో బ్యాంక్ రుణాల జారీ 4.9 శాతం పెరిగి రూ.172.4 లక్షల కోట్లుగా నమోదైంది. రుణగ్రహీతలను కుదువ సంస్థలు మోసానికి గురిచేస్తుండటం, పసిడి విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేకపోవడం వంటి అంశాలు ఆర్‌బిఐ దృష్టికి వెళ్లాయి.

# నవంబర్‌లో రూపాయి అత్యంత పేలవం




తమ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. రూపాయి విలువను అమాంతం పెంచుతామని.. డాలర్‌కు సమానంగా రూపాయి విలువ చేస్తామని.. రూపాయి కరెన్సీల కోసం విదేశాలు లైన్ కట్టాలని నరేంద్ర మోడీ 2013లో చేసిన ప్రచార అర్భాటాలకు ప్రస్తుత పరిస్థితికి పొంతన లేకుండా పోయింది. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో అయితే రూపాయి విలువ అత్యంత పేలవంగా నమోదయ్యింది.

ఈ ఒక్క నెలలోనే 0.5 శాతం విలువ కోల్పోయింది. అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత డాలర్ విలువ మరింత పెరగడం, భారత మార్కెట్ల నుంచి భారీగా విదేశీ పోర్ట్‌ఫోలియో నిధులు తరలిపోవడంతో గడిచిన ఎనిమిది నెలల్లో ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి విలువ పడిపోయింది. శుక్రవారం నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.48కు పరిమితమయ్యింది.

అక్టోబర్ ముగింపు నాటికి రూపాయి విలువ 82.71గా ఉంది. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు 2014లో డాలర్‌తో రూపాయి విలువ 60లోపే ఉండటం విశేషం.

# భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్




ధ్యాన్ చంద్ (1905, ఆగస్టు 29 %-% 1979, డిసెంబరు 3) సాటిలేని భారతీయ హాకీ ఆటగాడు. హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు. గోల్స్ చేయడంలో అద్భుత ప్రతిభ కనబరిచేవారు. హాకీలో భారత్‌కు చారిత్రాత్మక విజయాలు అందిం చడంతో పాటు, ఎన్నో అరుదైన ఘనతలు సొంతం చేసుకున్నారు. భారత్ అసలు సిసలు క్రీడా దిగ్గజంగా ధ్యాన్ చంద్‌కు పేరుంది. భారత దేశానికి హాకీలో స్వర్ణ యుగంగా పరిగణించదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టారు. క్రీడారంగంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన వారికి ఖేల్ రత్న అవార్డు ఇస్తారని చాలా మందికి తెలుసు. ఈ ఖేల్ రత్న అవార్డు నిన్నటి దాకా రాజీవ్ ఖేల్ రత్నగా పిలవబడగా.. ధ్యాన్ చంద్ సేవలకు, దేశ భక్తికి గుర్తింపుగా దాని పేరు ధ్యాన్ చంద్ ఖేల్ రత్నగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే మార్చింది.హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ పుట్టిన రోజునే దేశంలో జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపు కుంటు న్నారు. దేశానికి మూడు ఒలంపిక్స్ పతకాలు అందించిన ధ్యాన్ చంద్ గురించి నేటి తరానికి పెద్దగా తెలియక పోవచ్చు. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి 1905 ఆగస్టు 29న ధ్యాన్‌చంద్ జన్మించారు. మెరుపు వేగంతో గేల్స్ చేయగల మాంత్రికుడిగా ఆయన క్రీడా చరిత్రలో సుస్థిర స్థానం సాధించారు. మైదానంలో పాదరసంలా కదిలిపోతూ బంతిని పూర్తిగా తన నియంత్రణలో ఉంచుకోవడంలో ఆయనకు ఎవరూ సాటిరారు. హాకీలో భారత్‌కు చారిత్రాత్మక విజయాలు అందించడంతో పాటు,ఎన్నో అరుదైన ఘనతలు సొంతం చేసుకున్నారు. భారత్ అసలు సిసలు క్రీడా దిగ్గజంగా ధ్యాన్ చంద్‌కు పేరుంది. 29 ఆగస్ట్ 1922న తన 17వ పుట్టినరోజున చంద్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సిపాయిగా చేరాడు. ధ్యాన్‌చంద్ నేతృత్వంలో భారత పురుషుల హాకీ జట్టు మూడు సార్లు ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ పతకాలు సాధించింది. 1928 ఆమ్‌స్టర్ డామ్,1932 లాస్ ఏంజిలెస్,1936 బెర్లిన్ ఒలింపిక్ గేమ్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కింది. చంద్రుడి వెలుతురు లోనూ ఆయన ప్రాక్టీస్ చేసేవారు. అందుకే ఆయన్ను ముద్దుగా చంద్‌గా పిలిచేవారు.

1936నాటి ఒలంపిక్స్ సందర్భంగా బెర్లిన్‌లో పెద్ద ఎత్తున ధ్యాన్ చంద్ పోస్టర్లు వెలిశాయి. ధ్యాన్ చంద్ ఆట చూసేందుకు స్టేడియంకు రావాలంటూ ఆయన ఫ్యాన్స్ ఈ పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఆ ఒలంపిక్స్ హాకీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ జర్మనీతో తలపడింది. ఆ ఫైనల్ మ్యాచ్ లో భారత్ 16-1 తేడాతో జర్మనీని మట్టి కరిపించింది. భారత్ పక్షాన ధ్యాన్ చంద్ 15 గోల్స్ చేసి చరిత్ర సృష్టించాడు. ఫైనల్స్‌లో ద్వితీయార్థంలో ధ్యాన్ చంద్..తన షూ, సాక్స్‌ను తీసేసి మ్యాచ్ ఆడారు. అయినా మూడు గోల్స్ సాధించి ఔరా అనిపించే ఆట ప్రదర్శించారు. ఆ సమయంలో స్టేడియంలో దాదాపుగా 25 వేల మంది ప్రేక్షకులతో పాటు గొప్ప నియంతగా పేరొందిన ఎడల్ఫ్ హిట్లర్ కూడా ఆ మ్యాచ్ ని తిలకించాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం ధ్యాన్ చంద్ వద్దకి వచ్చిన హిట్లర్ తన సహచరులతో "అతడి హాకీ స్టిక్ విరగ్గొట్టి చూడండి.. అందులో తప్పకుండా ఏదో అయస్కాంతం ఉండి ఉంటుంది లేకపోతే ఇలా ఎలా ఆడతాడు" అని హాకీ స్టిక్ విరగ కొట్టగా ఎలాంటి అయస్కాంతమూ దొరకలేదు. దాంతో కంగుతిన్న హిట్లర్ అదేరోజు రాత్రి ధ్యాన్ చంద్ ని తన వద్దకు పిలిపించుకొని హాకీ ఆట కాకుండా నువ్వు ఏమేమి చేస్తావని ధ్యాన్ చంద్ ని అడగగా "నేను ఆర్మీలో సుబేదార్ గా పని చేస్తున్నానని సమాధానం ఇచ్చాడు. హిట్లర్ "ధ్యాన్ చంద్, నీ దేశము నీకేమిచ్చింది..? ఈరోజుకు నువ్వు కేవలం సుబేదార్ వి. జర్మనీ హాకీ జట్టు తరపున ఆడితే తక్షణమే నిన్ను ఎయిర్ ఫీల్డ్ మార్షల్ గా నియమిస్తానని చెప్తూతుండగా...తమరు ఎన్ని పదవులు ఇచ్చినా, ఎంత డబ్బు ఇచ్చిన నేను నా దేశానికి మాత్రమే ఆడుతాను. పరాయి దేశాలకోసం ఆడను.." అని తెగేసి చెప్పగానే హిట్లర్ నిర్ఘాంతపోయి తలదించు కున్నట్లు చెపుతారు.

ఒకసారి తను గోల్ వేసిన తరువాత అది పడకపోతే తను గోల్ వేసిన విధానం చూసి గోల్పోస్ట్ కొలతలు సరిచూడ వలసిందిగా అంపైర్ ను కోరగా అది సరియైన గుర్తింపుగా అందరి మన్ననలు పొందారు.

ఓ మ్యాచ్ సందర్భంగా ధ్యాన్ చంద్ ప్రత్యర్థులపై ఒక్క గోల్ కూడా చేయలేక పోయారు. గోల్ పోస్ట్ విషయంలో రిఫరీకి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత పరిశీలనలో గోల్ పోస్ట్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు రుజువు అయింది. 1926 నుండి ఆయన 185 మ్యాచ్ ల్లో 570 గోల్స్ చేసి 1949 వరకు అంతర్జాతీయంగా ఆడారు. 2002లో ఢిల్లీలోని నేషనల్ స్టేడియంకు ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంగా నామకరణం చేశారు. అలాగే అలిఘడ్ ముస్లిం యూని వర్సిటీలోని ఓ హాస్టల్‌కు ఆయన పేరు పెట్టారు. లండన్‌లోని ఇండి యన్ జింకానా క్లబ్‌కు ధ్యాన్ చంద్ పేరు పెట్టారు. ధ్యాన్ చంద్ పేరిట పోస్టల్ స్టాంప్ విడుదల చేసి భారత ప్రభుత్వం గౌరవించింది. ఇప్పటి వరకు ఆ గౌరవాన్ని పొందిన ఏకైక భారత హాకీ క్రీడాకారుడు ఆయనే. 34 సంవత్సరాల సేవ తర్వాత, ఆయన 29 ఆగస్టు 1956న భారత సైన్యం నుండి లెఫ్టినెంట్ (యాక్టింగ్ కెప్టెన్ ) గా పదవీ విరమణ చేశారు . భారత ప్రభుత్వం అదే సంవత్సరం ధ్యాన్ చంద్ కు భారతదేశ మూడవ అత్యున్నత పౌర పురస్కా రమైన పద్మ భూషణ్‌తో సత్కరించింది.

# కూచిపూడి నాట్యానికి బందా ఎనలేని సేవలు



తెలుగు టాకీ తొలి తరానికి చెందిన సినిమా నటుడు బందా కనక లింగేశ్వరరావు. సుప్రసిద్ధ రంగస్థల, సినిమా నటుడు, ఆకాశవాణి, నాటక ప్రయోక్త, నాట్యకళా పోషకుడు, కూచిపూడి కళాక్షేత్ర వ్యవస్థాపకుడు అయిన బందా కనకలింగేశ్వరరావు (జనవరి 20, 1907- డిసెంబరు 3, 1968 కృష్ణా జిల్లాలోని ఆటపాక గ్రామంలో జన్మించాడు. ఆటపాకలో ప్రాథమిక విద్యాభ్యాసం, అనంతరం బందరు నోబుల్ కళాశాలలో చదివి, మద్రాసు లా కళాశాల నుండి 1932 లో బి.ఎల్. పట్టా పుచ్చు కున్నాడు. 1934లో మొదట న్యాయవాదిగా పనిచేసి, తరువాతి కాలంలో నాటక ప్రదర్శనమే వృత్తిగా చేసుకున్నారు. నాటకాలలో తనకు అత్యంత ఇష్టమైన బాహుకుడు, బిల్వమంగళుడు లతో పాటు, అనేక పాత్రలు పోషించాడు. అయన ఏలూరులో 1938లో నాటక కళాశాలను స్థాపించి పలువురు నటులకు శిక్షణ ఇచ్చాడు. ప్రభాత్ థియేటర్ అనే సంస్థను స్థాపించి నాటక ప్రయోక్తగా నూతన ప్రదర్శన రీతులను ప్రవేశపెట్టాడు. తెలుగు సినిమా ప్రపంచంలో మొదటి తరం సినిమాలైన...సారంగధర (1937 సినిమా), బాల నాగమ్మ, ద్రౌపదీ మాన సంరక్షణం, పాదుకా పట్టాభిషేకం (1945 సినిమా) తదితర సినిమాలలో నటించాడు. కూచిపూడి నాట్యకళకు ఎనలేని సేవచేశాడు. ప్రభుత్వ సాయంతో కూచిపూడి గ్రామంలో సిద్ధేంద్ర కళాక్షేత్రం నెలకొల్పి నిర్వహించాడు. కూచిపూడి నాట్య కళ గురించి ప్రముఖ పత్రికలలో వ్యాసాలు రాసి దాని ప్రాధాన్యాన్ని అందరికీ తెలియ జేశాడు.1956 లో ఆకాశవాణిలో నాటక ప్రయోక్తగా పనిచేసి వివిధ నాటకాలను, నాటికలను ప్రసారం చేశాడు. ఆటపాక గ్రామంలో ఒక శివాలయాన్ని, ఒక చెరువును తవ్వించడమే కాకుండా ఒక వేద పాఠశాలను కూడా స్థాపించాడు. ఆయన 1964 లో "కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు"ను పొందాడు. ఉత్తమ నటనకు "రాష్ట్రపతి అవార్డు" లభించింది. ఆయనకు ఏడుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన జన్మ శతాబ్ది ఉత్సవాలను హైదరాబాదులో 2006-07 సంవత్సరాలలో ఘనంగా నిర్వహించారు.

# దారితప్పిన సరోగసీ

సరోగసీ ఒక వ్యాపారంగా విస్తరిస్తోందన్నది బహిరంగ రహస్యమే. ఆధునిక జీవనశైలిలో అనేక మార్పులు రావడం, ఒత్తిళ్లు పెరగడంతో ఆ ప్రభావం యువతను అనేక విధాలుగా వేధిస్తోంది. సంపాదనలో భార్యాభర్తలు ఇద్దరూ నిమగ్నం కావడంతో అప్పుడే సంతానం అక్కరలేదని సరిపెట్టుకొంటున్నారు. కొన్నేళ్ల తరువాత సంతానం పొందాలనుకొనే ఆకాంక్ష కలిగినా సంతాన సాఫల్యం కలగని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాంతో సంతాన రహితులైన స్వదేశీయులే కాదు విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు కూడా కొన్ని లక్షల రూపాయల పెట్టుబడితో ప్రత్యామ్నాయంగా అద్దె గర్భాలను కుదుర్చుకుని సంతానం పొందడానికి తాపత్రయపడడం పరిపాటి అయింది. అయితే ఇది ఫక్కా వాణిజ్యంగా రూపాంతరం చెందుతోంది. ఎన్ని నిబంధనలున్నా దీనిని నియంత్రించడం కష్టసాధ్యమవుతోంది. ఈ చాటుమాటు వ్యవహారాలు, విషాద సంఘటనలు దేశంలో అక్కడక్కడ జరుగుతున్నా అంతగా బయటపడడం లేదు. రెండు రోజుల క్రితం తెలంగాణలోని రాయదుర్గంలో సరోగసీ గర్భధారిణి నిర్బంధానికి గురై, లైంగిక వేధింపులు భరించలేక తొమ్మిదో అంతస్థు నుంచి దూకి బలవన్మరణానికి బలైపోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. సరోగసీ తెలంగాణలో చాపకింద నీరులా సాగుతోందనడానికి ఈ విషాద సంఘటన సాక్షమవుతోంది. సరోగసీలో నిబంధనల ప్రకారం సమీప బంధువుల నుంచి మాత్రమే అద్దెగర్భం ప్రక్రియలో సంతానాన్ని పొందవలసి ఉంటుంది. కానీ నిబంధనలు ఏవీ పాటించకుండా నిరుపేద మహిళలకు కొంత నగదు ముట్టజెప్పి పిల్లలను ప్రసవింప చేసుకోగలుగుతున్నారు. కొన్ని సాఫల్య కేంద్రాలు, ప్రైవేట్ ఆస్పత్రులు ఈ అద్దెగర్భాల ప్రక్రియను భారీ వాణిజ్య రాకెట్‌గా సాగిస్తున్నాయి. సరోగసీ ద్వారా సంతానం పొందాలనుకుంటే కొన్ని నిబంధనలు చట్టంలో రూపొందించారు. దంపతులకు పెళ్లయి ఐదేళ్లు నిండాలి. వీరికి గతంలో పిల్లలు కానీ, దత్తత తీసుకున్న సంతానం కానీ ఉండకూడదు. భర్తకు 26 55, భార్యకు 25 50 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. దంపతుల్లో ఒకరికి సంతాన వైఫల్యం సమస్య ఉన్నట్టు జిల్లా మెడికల్ బోర్డు ధ్రువపత్రం అవసరం. జన్మించిన బిడ్డ సంరక్షణ హక్కులకు మేజిస్ట్రేట్ అనుమతి తీసుకోవాలి. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ వివాహితురాలై ఉండడమే కాదు, ఒక బిడ్డకు జన్మనిచ్చి ఉండాలి. ఒకసారి మాత్రమే అద్దెగర్భం పొందే అవకాశం ఉంటుంది. అదీ సమీప బంధువులకు మాత్రమే ఇవ్వాలి. ప్రసవానంతరం ఆ మహిళకు 16 నెలల బీమా సౌకర్యం కల్పించాలి. ఇన్ని నిబంధనలు ఉన్నా ఇవేవీ పట్టించుకోకుండా దళారీ వ్యవస్థ ద్వారా అద్దె గర్భాలను కుదుర్చుకుంటున్నారు. ఒకప్పుడు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలుగా సాగిన సరోగసీ వ్యవహారం రానురాను తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు కూడా ప్రాకింది. ఐదేళ్ల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో సరోగసీ దందా వెలుగు చూసింది. పేద గిరిజన మహిళలకు లక్షల రూపాయలు ఆశ చూపి వారిని పావులుగా వాడుకున్నారు. భువనగిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సరోగసీ కోసం సుమారు 100 మంది మహిళలను గుట్టుగా ఉంచగా, ఓ మహిళ బయటపడడంతో ఆ వ్యవహారమంతా వెలుగులోకి వచ్చింది. చిన్న వయసులో వివాహాలు జరిగి పిల్లలు పుట్టిన యువతులను సరోగసీకి ఎంపిక చేసుకుంటున్నారు. వారికి తొలుత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత సరోగసీకి బలవంతంగా ఒప్పిస్తున్నారు. అయితే ఇది వికటించి కొందరు మహిళలు అనారోగ్యానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. బలవంతంగా వివాహితలను ఈ రొంపిలోకి లాగినట్టు కొన్ని కేసులు కూడా పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి. థాయ్‌లాండ్, నేపాల్, మెక్సికో, కంబోడియాలతోపాటు భారత దేశం కూడా సరోగసీని నిషేధించిన తరువాత ఉక్రెయిన్, జార్జియా, లావోస్, మలేసియా, అర్జెంటీనా, కొలంబియా, నైజీరియా, కెన్యా, దక్షిణాఫ్రికా వంటి దేశాలకు సరోగసీ మార్కెట్ విస్తరించింది. భారత దేశంలో 2010లో సరోగసీ నియంత్రణ ముసాయిదా బిల్లు తయారైంది. 2019 లో సరోగసీ నిషేధ చట్టాన్ని లోక్‌సభ ఆమోదించింది. 2021లో సరోగసీ (నియంత్రణ) చట్టం ఆమోదం పొందింది. అంతవరకు భారతదేశం ప్రముఖ సరోగసీ గమ్యస్థానంగా ఉండేది. అనైతిక విధానాలు సాగేవి. అద్దె తల్లుల ఒప్పందాలు తక్కువ ఖర్చుతో సులువుగా జరిగేవి. విదేశాల్లో ఉండే సంతాన యోగం లేని వారు భారత దేశానికి వచ్చి అద్దె తల్లుల ద్వారా సంతానాన్ని సులువుగా పొందగలిగే వారు. 2009లో గుజరాత్‌లో 45 మంది సరోగసీ తల్లులను అధ్యయనం చేయగా, సంతానం పొందాలనుకున్న తల్లిదండ్రుల్లో 41% మంది విదేశాల నుంచి వచ్చారని తేలింది. అద్దె తల్లులు కావాలనుకునే మహిళలు తాము తీసుకునే రిస్కుకు తగినట్టు పారితోషికం చెల్లించాలన్న డిమాండ్ ఆయా కుటుంబాల నుంచి ఎక్కువగా తెరపైకి వచ్చింది. ఈ విషయంలో స్వదేశీయులు కన్నా విదేశాల నుంచి వచ్చిన తల్లిదండ్రులే ఎక్కువగా చెల్లిస్తున్నారు.ప్రస్తుతం భారత ప్రభుత్వం పరోపకార సరోగసీని మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతిస్తుంది. ఇందులో వాణిజ్యపరంగా ఆర్థిక లావాదేవీలు వంటివి ఉండకూడదు. ఇది చట్టబద్ధంగా వివాహం చేసుకున్న సంతానం లేని దంపతులకు మాత్రమే పరిమితం చేయబడింది. కానీ ఇప్పుడు కేవలం ధనార్జనే ధ్యేయంగా అమాయకులైన యువతులను పావులుగా దళారులు వాడుకుంటున్నారు. అందుకనే ఈ సరోగసీ రాకెట్‌లో ఇరుక్కున్న మహిళలకు స్వేచ్ఛలేక, ఆరోగ్య భద్రత లేక వారి భవిష్యత్ విషాద గాథలుగా మిగిలిపోతున్నాయి.

# ఆదివాసీల హక్కులపై ముప్పేట దాడి



న్యూఢిల్లీ: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలతో ఆదివాసీల హక్కులపై ముప్పేట దాడి జరుగుతోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ, రిజర్వేషన్ల కుదింపు, మినహాయింపు చర్యల వల్ల ఆదివాసీలు, ఇతర అణగారిన తరగతులకు చెందిన ప్రజలు ఉద్యోగాలకు, ఉపాధి అవకాశాలకు దూరమవుతున్నారని చెప్పారు. ఆదివారం స్థానిక హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఎఎఆర్ఎం), సెంటర్ ఫర్ ఆదివాసీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. ఆదివాసులను ఉద్యోగాల నుండి దూరం చేస్తున్నారన్న అంశంపై ఎఎఆర్ఎం ఛైర్మన్ జితేంద్ర చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి వందలాది మంది గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బృందాకరత్ మాట్లాడుతూ మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తొలినాటి నుంచి ఆదివాసీ హక్కులు, ఉద్యోగాలపై దాడికి పూనుకుందని విమర్శించారు. అలాగే ఆదివాసుల భూములను అక్రమంగా గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందన్నారు. దీంతో అటవీ సంపదపైనా కార్పొరేట్ కంపెనీలు పెత్తనం సాగిస్తున్నాయని చెప్పారు. వీటిపై ఎఎఆర్ఎం పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.


కేంద్రంలోని బిజెపి విధానాల వల్ల ఆదివాసీ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాల ప్రయివేటీకరణ, వివిధ మినహాయింపులతో ప్రభుత్వ ఉద్యోగాల నుంచి ఆదివాసీలను దూరం చేస్తున్న తీరుపై సదస్సులో డేటాను ప్రదర్శించారు.

ఈ డేటాను ప్రస్తావిస్తూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల హక్కును కూడా మోడీ సర్కార్ నీరుగారుస్తోందని తెలిపారు.

# మోడీ హయాంలో మైనార్టీలపై పెరిగిన దాడులు



న్యూఢిల్లీ: భారత్‌లో నరేంద్ర మోడీ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని జర్మనీ మాజీ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్ విమర్శించారు. ఇటీవల విడుదల చేసిన ఫ్రీడమ్ మెమరీస్ (1951-2021) పుస్తకంలో మెర్కెల్ ఈ విషయాన్ని పేర్కొన్నారు. హిందూత్వ మూకలు ఇతర మతాలకు చెందిన వారిని మరీ ముఖ్యంగా క్రైస్తవులను, ముస్లింలను టార్గెట్‌గా పెట్టుకుని దాడులకు దిగడాన్ని ఆమె ప్రస్తావించారు. 2015 ఏప్రిల్‌లో జర్మనీ పర్యటనకు వచ్చిన మోడీతో జరిపిన సమావేశంలో ఇదే అంశాన్ని తాను లేవనెత్తానని, అయితే, మోడీ దానిని తీవ్రంగా తోసిపుచ్చారని అన్నారు. . తన ఆరోపణలను మోడీ తోసిపుచ్చినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరుగా ఉందన్నారు. భారత్‌లో మత స్వేచ్ఛపై తన ఆందోళనలు అలాగే మిగిలిపోయాయని మెర్కెల్ పేర్కొన్నారు. ఏ ప్రజాస్వామ్యానికైనా కీలకం మత స్వేచ్ఛ అని ఆమె నొక్కిచెప్పారు. 2015 ఏప్రిల్‌లో జర్మనీలో మోడీతో తన మొదటి సమావేశాన్ని మెర్కెల్ వివరిస్తూ, 'ఆయనకు.(మోడీకి) విజువల్ ఎఫెక్టు అంటే మోజు ఎక్కువ ' అని పేర్కొన్నారు. మోడీ తన ఎన్నికల ప్రచారం గురించి ఆమెతో మాట్లాడుతూ, 'తాను స్టూడియోలో మాట్లాడిన విషయాన్ని, తన చిత్రాన్ని 50కిపైగా ప్రదేశాల్లో 'హొలోగ్రామ్' గా ప్రదర్శించారు. 2014 సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో మోడీ హొలోగ్రామ్‌ను ఎక్కువగా ఉపయోగించారని ఆమె పేర్కొన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌తో తన సమావేశాన్ని గురించి మెర్కెల్ వివరించారు. విస్తృత స్థాయి ప్రపంచ అనుభవం కలిగిన ఆర్థిక వేత్త భారత దేశ ' మొట్టమొదటి హిందువేతర ప్రధాని ' అంటూ మన్మోహన్ సింగ్‌ను ఆమె అభివర్ణించారు. భారత దేశంలో అప్పటికి ఉన్న 120 కోట్ల జనాభాలో మూడింట రెండొంతుల మంది జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వీటి గురించే ఆయన ఎక్కువగా మాట్లాడారు.



# తైవాన్‌కు ఆయుధాలిస్తే ప్రతిఘటన తప్పదు

బీజింగ్: తైవాన్ ప్రాంతానికి 38,5 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలను అమ్మాలన్న అమెరికా నిర్ణయంపై చైనా తీవ్రంగా స్పందించింది. తైవాన్‌కు ఆయుధాలిస్తే తాము గట్టి ప్రతిఘటన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఆదివారం స్పష్టం చేశారు. తైవాన్‌కు ఎఫ్-16 యుద్ధ విమానాలు, ఎలక్ట్రానికల్ స్కాన్డ్ ఎరే రాడార్లు, వాటి విడి భాగాలు, ఇతర ఆయుధాలను విక్రయించాలని నిర్ణయించినట్లు అమెరికా రక్షణ శాఖ గత శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం ఒకే చైనా అన్న సూత్రాన్ని, అలాగే అమెరికా- చైనా సంయుక్త ప్రకటనలను మరీ ముఖ్యంగా 1982 ఆగస్టు17 నాటి ప్రకటనను బాహాటంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి విమర్శించారు. అంతేకాదు, అంతర్జాతీయ చట్టాన్ని కూడా అతిక్రమించడమేనని అన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని సమర్థించబోమన్న ప్రకటిత వైఖరికి అమెరికా కట్టుబడకుండా అవకాశవాదంతో వ్యవహరిస్తోందని చైనా ఆరోపించింది. తైవాన్‌కు ఆయుధాల అమ్మకాన్ని తక్షణమే ఆపేయాలని చైనా కోరింది.

# యువతులు, బాలికల్లో అధికంగా హెచ్ఐవి ఇన్ఫెక్షన్లు !

న్యూయార్క్ : యువతులు, బాలికల్లో గతేడాది అత్యధికంగా హెచ్ఐవి ఇన్ఫెక్షన్లు సోకడం పట్ల ఐక్యరాజ్య సమితి బాలల నిధి (యునిసెఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. వారికి చికిత్స అందుబాటులో వుండడం లేదని, పైగా ఈ ఇన్ఫెక్షన్లు సోకకుండా ముందస్తు నివారణ చర్యలు కూడా లేవని హెచ్చరించింది. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యునిసెఫ్ ఒక నివేదికను విడుదల చేసింది. 2023లో 15 నుండి 19ఏళ్ళ లోపు వయస్సు గల వారిలో 96 వేల మంది బాలికలకు, 41 వేల మంది బాలురకు హెచ్ఐవి సోకిందని ఆ నివేదిక పేర్కొంది. అంటే యుక్త వయస్సుకు వచ్చిన బాలికల్లో ప్రతి 10 మందిలో ఏడుగురు ఈ మహమ్మారి బారిన పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చింది. సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతంలో, ఈ సంఖ్య ప్రతి పది మందిలో 9గా వుంది. 2023లో దాదాపు 13 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడ్డారని యుఎన్ఎయిడ్స్ సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. వారిలో ఎయిడ్స్ కారణాలతో 6.3 లక్షల మంది మరణించారని తెలిపింది. 2030 కల్లా ప్రజారోగ్యానికి ముప్పుగా వున్న ఎయిడ్స్‌ను నిర్మూలించాలన్న ఐక్యరాజ్య సమితి లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన దాని కన్నా మూడు రెట్లు ఎక్కువ మంది ఈ వ్యాధి బారిన పడ్డారని యునిసెఫ్ అసోసియేట్ డైరెక్టర్ అనురిత బెయిన్స్ తెలిపారు.

## గాజాలో మారణహోమం

ఇజ్రాయిల్ మాజీ రక్షణ మంత్రి జెరూసలేం : గాజాలో ఇజ్రాయిల్ చర్యలను యుద్ధ నేరాలు, మారణహోమంగా ఇజ్రాయిల్ మాజీ రక్షణ మంత్రి మోషె యాలోన్ పేర్కొన్నారు. మోషె యాలోన్ ఇజ్రాయెల్ మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తర గాజా నుండి పాలస్తీనియన్లను బహిష్కరించాలని, అక్కడ యూదుల స్థావరాలను పునరుద్ధరించాలని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరియు తీవ్రవాదులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మోషె యాలోన్ 2013-16 నుండి నెతన్యాహు ఆధ్వర్యంలో రక్షణ మంత్రిగా పనిచేశారు. యాలోన్ అప్పటి నుంచి నెతన్యాహుపై తీవ్ర విమర్శకుడిగా ఉన్నారు. గత నెలలో, నెతన్యాహు, అతని మాజీ డిఫెన్స్ చీఫ్ యోవ్ గాలంట్‌లకు గాజా వివాదంలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసిసి) అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. ఏడాదికి పైగా గాజాలో ఇజ్రాయిల్ తీవ్ర మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోంది. మహిళలు, పిల్లలను చంపడం, గాజా నివాసులకు ఆహారాన్ని అందించే వరల్డ్ సెంట్రల్ కిచెన్ కార్మికులపై బాంబులు వేయడం వంటి అనేక యుద్ధ నేరాలకు ఇజ్రాయిల్ పాల్పడుతోంది.

# భోపాల్ విషాదంపై ముందే

## హెచ్చరించిన న్యాయవాది !

భోపాల్ : నలభై ఏళ్ల క్రితం మధ్యప్రదేశ్‌లో జరిగిన దుర్ఘటన గురించి ఒక న్యాయవాది ముందే హెచ్చరించారు. భోపాల్‌ని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి వెలువడిన విషవాయువులు పెను విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనకు సంబంధించిన పలు కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఫ్యాక్టరీ నుంచి విషవాయువులు వెలువడుతున్నాయని, దాన్ని మూసివేయాలని ఘటనకు ముందే నోటీసులు పంపినట్లు షానవాజ్ ఖాన్ (75) అనే న్యాయవాది తెలిపారు. అయితే, ఈ హెచ్చరికలను ఫ్యాక్టరీ యాజమాన్యం కొట్టిపారేసిందని వెల్లడించారు. 1983 మార్చి 4న యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెట్‌కు షానవాజ్ లీగల్ నోటీసులు పంపారట. 'ప్లాంట్ జనావాసాల మధ్య ఉంది. దీని నుంచి వెలువడుతున్న విషపూరిత వాయువులు, రసాయనాల నిల్వలతో సమీప కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే 50 వేల మంది ప్రాణాలకు హాని కలుగుతుంది. 15 రోజుల్లోపు మీ ఫ్యాక్టరీలో విషవాయువులు, ప్రమాదకర రసాయనాల వినియోగాన్ని నిలిపివేయాలి.

లేని పక్షంలో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది' అని తాను నోటీసులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. 1981లో ఆ ఫ్యాక్టరీలో పనిచేసే ఓ కార్మికుడు విషవాయువు లీకవడంతో మృతి చెందారని ఖాన్ తెలిపారు. ఆ తర్వాత అక్కడ పలు మార్లు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని వెల్లడించారు.

ఈ క్రమంలోనే తాను యూసీఐఎల్‌కి లీగల్ నోటీసులు పంపించానన్నారు. అయితే, వాటిని యూసీఐఎల్ కొట్టిపారేసిందని ఖాన్ తెలిపారు.

భోపాల్‌లో 1984 డిసెంబర్ 2న అర్ధరాత్రి విష వాయువులు లీక్‌అయిన దుర్ఘటనలో 3,787 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 5లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దాని బాధితులు ఇంకా న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు.




# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తన సన్నిహితుడు కాష్ పటేల్ (కశ్యప్ పటేల్)ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) డైరెక్టర్‌గా శనివారం ఎంపిక చేశారు. తన యంత్రాంగంలో పలువురు భారత సంతతికి చెందిన వ్యక్తులకు కీలక పదవులను కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. "ఎఫ్‌బిఐ తదుపరి డైరెక్టర్‌గా కాష్ (కశ్యప్) పటేల్‌ను ఎంపిక చేసినందుకు నేను గర్విస్తున్నాను. గొప్ప న్యాయవాది, పరిశోధకులు, అమెరికా మొదటి పోరాట యోధుడు. అమెరికా ప్రజల కోసం తన వృత్తిని అంకితం చేశారు" అని ట్రంప్ సొంత సోషల్‌మీడియా 'ట్రూత్'లో పోస్ట్ చేశారు. గతంలో ట్రంప్ ప్రభుత్వంలో అమెరికా తాత్కాలిక రక్షణ కార్యదర్శి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు. నేషనల్ ఇంటెలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఉగ్రవాదం) సీనియర్ డైరెక్టర్‌గా పనిచేశారు. న్యూయార్క్‌లో జన్మించిన కశ్యప్‌కు గుజరాత్ మూలాలున్నాయి. ఆయనతల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాకు చెందినవారు. తల్లి టాంజానియా, తండ్రి ఉగాండాకు చెందినవారు. 1970లో కెనడా నుండి అమెరికాకు వలస వచ్చారు. న్యూయార్క్‌లో జన్మించిన కశ్యప్ యూనివర్శిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, యూనివర్శిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. మియామీ కోర్టులో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు.

# ఫుట్‌బాల్ మ్యాచ్‌లో అభిమానుల మధ్య ఘర్షణ..



పశ్చిమాఫ్రికా దేశం గినియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. గినియాలోని రెండవ అతిపెద్ద నగరమైన ఎన్‌జెరెకోర్‌లో ఆదివారం ఫుట్‌బాల్ మ్యాచ్‌లో అభిమానుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరువర్గాల అభిమానులు దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో దాదాపు 100 మందికి పైగా మరణించినట్లు తెలుస్తోంది. రిఫరీ వివాదాస్పద నిర్ణయంతో ఇరువర్గాల ఫ్యాన్స్ రెచ్చిపోయారు. అనంతరం స్టేడియం బయటకు వచ్చి కొట్టుకున్నారు. దీంతో వీధుల్లో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అంతేకాదు.. స్థానిక పోలీస్ స్టేషన్ కు నిప్పు పెట్టారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో భారీగా రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ దాడుల్లో మందలమంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఇక, మృతదేహాలతో ఆస్పత్రి నిండిపోయిందని ఓ డాక్టర్ మీడియాకు వెల్లడించాడు. అభిమానులు దాడులు చేసుకున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# భారత్ సహా బ్రిక్స్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక

అంతర్జాతీయ వర్తకంలో డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. డాలర్‌ను దూరం పెట్టే ప్రయత్నాలు చేసే దేశాలు అమెరికాతో వర్తకానికి కూడా దూరం కావలిందేనని ట్రంప్ 'ట్రూత్ స్పెషల్' పోస్ట్‌లో హెచ్చరించారు. ట్రంప్ ఈ మేరకు బ్రిక్స్ దేశాలు భారత్, బ్రెజిల్, చైనా, రష్యా. దక్షిణాఫ్రికాలకు నేరుగా హెచ్చరిక జారీ చేశారు. అంతర్జాతీయ లావాదేవీలకు డాలర్ స్థానంలో మరొక కరెన్సీ ఉపయోగించాలని బ్రిక్స్ దేశాలు ఇటీవల నిర్ణయించాయి.దీనిపై ట్రంప్ స్పందిస్తూ, డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీ ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని ఆయన తెలిపారు. అమెరికాకు ఆయా దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై 100 శాతం పన్నులు పెంచుతామని ట్రంప్ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల యత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్‌కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటు ఉండదని ఆయన హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మరచిపోవలసి వస్తుందని ట్రంప్ సూచించారు. కాగా, అక్టోబర్ రష్యాలోని కజన్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీల్లో డాలర్‌కు బదులు స్థానిక కరెన్సీ ఉపయోగించాలని అవి నిర్ణయించాయి. దీని వల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అవి అభిప్రాయం వ్యక్తం చేశాయి.

## మెషిన్ ఫ్రీక్వెన్సీ మార్పుతో ఇవిఎంల హ్యాక్

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం)లను మెషిన్ ఫ్రీక్వెన్సీలను సవరించడం ద్వారా హ్యాక్ చేయవచ్చునని ముంబయికి చెందిన సమ్యద్ షుజా అనే వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇవిఎంలను హ్యాక్ చేయడంతో పాటు తాను ట్యాంపరింగ్ కూడా చేయగలనని సయ్యద్ పోస్టు చేసిన వీడియోలో పేర్కొన్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇవిఎంలపై తప్పుడు వాదనలు చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు చేయడంతో ముంబయి సైబర్ పోలీసులు కేసు నమోదు చేశారని ఇసి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. 2019లోనూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అతడిపై ఢిల్లీలో కేసు నమోదైనట్లు పేర్కొంది. ప్రస్తుతం అతడు విదేశాల్లో ఉన్నట్లు తెలిపింది.



# ఇటలీలో కార్మికవర్గం కన్నెర్ర

రోమ్: ఇటలీలో కార్మిక వర్గం అపూర్వమైన సమ్మె చేసింది. పచ్చి మితవాది మెలోనియా ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా ఇటలీలోని కార్మిక సంఘాలన్నీ కలసి శుక్రవారం 8 గంటల సార్వత్రిక సమ్మె చేశాయి. వేలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె వల్ల దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు స్తంభించిపోయాయి. స్కూల్స్, ఆస్పత్రులు, స్థానిక రవాణాకు తీవ్ర అంతరాయమేర్పడింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుండడం, తక్కువ వేతనాలు, ప్రజా సేవలను నిర్వీర్యం చేయడం వంటి చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. దేశంలో వేతనాలు తక్కువగా ఉండడం వల్ల చాలా మంది ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారని, దీని వల్ల హెల్త్ కేర్ సెక్టార్‌లో నర్సుల కొరత తీవ్రంగా ఉందని రోమ్‌కు చెందిన కార్యకర్త అన్నా సల్సా చెప్పారు. సిబ్బంది తక్కువగా ఉన్నారని ఒకరికి రోజుకు రెండు మూడు షిఫ్టులు వేస్తున్నారని అన్నారు.



# చలికాలంలో రోజుకెన్ని గ్లాసుల నీళ్లు తాగాలి?

శీతాకాలంలో చల్లని వాతావరణం కారణంగా దాహంగా అనిపించదు. దీంతో చాలా మంది తగినంతగా నీళ్లు తాగరు. ఇలా చేయడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. చలిగాలుల కారణంగా దాహంగా అనిపించదు. దీంతో చాలా మంది నీళ్లు తాగాల్సిన అవసరం లేదని అనుకుంటారు. కానీ శీతాకాలంలో కూడా శరీరానికి నీరు చాలా అవసరం. శరీరంలో నీటిశాతం తగ్గిపోతే ఏదో ఒక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుచేత చలి కాలంలో తీసుకునే ఆహారం నుంచి మనం తాగే నీటి పరిమాణం వరకు ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఉదయం నుంచి రాత్రి వరకు రోజంతా నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. చలికాలంలో దాహం వేయకపోయినా రోజుకు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగాలి. శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పురుషులు రోజుకు 10 నుంచి 14 గ్లాసుల నీరు, మహిళలు 8 నుంచి 12 గ్లాసుల నీరు తాగాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా నీళ్లకు బదులు జ్యూస్, పాలు, టీ, కొబ్బరి నీళ్లు కూడా తాగవచ్చు. దీని వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉంటుందని, తద్వారా రకరకాల అనారోగ్య సమస్యలు దరిచేరవని వైద్యులు చెబుతున్నారు. ఊబకాయం సమస్య తక్కువ నీరు తాగడం వల్ల ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. మనం రోజుకు ఎంత ఆహారం తీసుకుంటామో.. దానిని బట్టి శరీరానికి అవసరమైనంత నీరు తాగాలి. లేదంటే తినే ఆహారం జీర్ణం కాదు. ఇది స్థూలకాయానికి దారితీస్తుంది.

# విటమిన్ డీ..

## తక్కువే కాదు, ఎక్కువైనా ప్రమాదమే



శరీరానికి సరిపడ విటమిన్ డీ లభించకపోతే ఇబ్బందులు తప్పవని తెలిసిందే. అందుకే కచ్చితంగా శరీరానికి సరిపడ విటమిన్ అందేలా చూసుకోవాలని సూచిస్తుంటారు. అయితే విటమిన్ డీ లభించకపోతే నష్టాలు ఉన్నాయన్నదాంట్లో ఎంత వరకు నిజం ఉందో.. విటమిన్ ఎక్కువైనా ఇబ్బందులు తప్పవని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి సహజంగా లభించే విటమిన్స్‌లో విటమిన్ డీ ఒకటి. ఎక్కువ సమయం ఏసీల్లో గడపడం, సూర్యరశ్మి ఇంట్లోకి రాని అగ్గిపెట్టెల్లాంటి అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తుండడం వల్ల చాలా మంది విటమిన్ డీ లోపంతో బాధపడుతున్నారు. దీంతో కీళ్ల నొప్పులు మొదలు, హృదయ సంబంధిత సమస్యలు చివరికి మానసిక సమస్యలకు సైతం విటమిన్ డీ లోపం కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల విటమిన్‌డి లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అయితే విటమిన్ డీ లోపం ఉందని నిర్ధారించుకోకుండానే కొందరు సప్లిమెంటరీ ట్యాబ్‌లెట్స్‌ను వాడుతున్నారు. అయితే శరీరంలో విటమిన్ డీ తక్కువైతే సమస్యలు ఉంటాయన్నదాంట్లో ఎంత వరకు నిజం ఉందో విటమిన్ డీ ఎక్కువైనే అదే స్థాయిలో సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. వెనకా ముందు ఆలోచించకుండా ట్యాబ్లెట్స్ వాడితే పలు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఇంతకీ విటమిన్ డీ ఎక్కువైన విషయాన్ని ఎలా తెలుసుకోవాలి.? ఎలాంటి లక్షణాల ఆధారంగా విటమిన్ డీ ఎక్కువైన విషయాన్ని కనుగొనవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. శరీరంలో విటమిన్ డీ స్థాయిలు ఎక్కువైతే.. కడుపులో వికారంగా ఉంటుంది. వాంతులు వేధిస్తుంటాయి. ఇక మలబద్ధకం సమస్య కూడా తప్పదని నిపుణులు అంటున్నారు. విటమిన్ డీ ఎక్కువైతే.. ఆకలి తగ్గిపోతుందుఇ. అదే విధంగా మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. నిత్యం గందరగోళం, నిరాశ, మానసిక ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి.

వైద్యుల సూచనలు, వైద్య పరీక్షలతో సంబంధం లేకుండా ఎట్టి పరిస్థితుల్లో విటమిన్ డీ ట్యాబ్లెట్స్‌ను ఉపయోగించకూడదని నిపుణులు చెబుతున్నారు. సహజంగానే విటమిన్ డీ పందే ప్రయత్నం చేయాలి.

ఇందుకోసం ఉదయాన్నే వచ్చే లేలేత సూర్య కిరణాలు చర్మంపై పడేలా చూసుకోవాలి. వారానికి రెండు నుంచి మూడు రోజుల పాటు ఎండలో ఉంటే సరిపోతుంది. అది కూడా రోజుకు 15 నుంచి 20 నిమిషాలు ఉండాలి. ఇక తీసుకునే ఆహారం ద్వారా కూడా విటమిన్ డీ పొందొచ్చు. ముఖ్యంగా చేపలు, పాలు, పప్పులు, ఆరెంజ్ జ్యూస్ వంటి వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి.

# చలికాలంలో తినాల్సిన సూపర్ పండు

జామ పండు చలికాలంలో వచ్చే సీజనల్ ఫ్రూట్. ఈ సీజన్లో జామ పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. జామ పండులో బోలెడు పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా జామ పంటలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చలికాలంలో మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారి నుంచి కాపాడుతుంది. మన రోగనిరోధక శక్తిని పెంచి మనం ఆరోగ్యంగా ఉండడానికి జామపండు ఎంతగానో దోహదం చేస్తుంది. జామపండుతో ఆరోగ్య ప్రయోజనాలు జామపండును తినడం వల్ల మన జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ మన జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి ఎంతగానో సహకరిస్తుంది. జామ పండులో విటమిన్ సి మన శరీరంలో కొలాజిన్ ఉత్పత్తిని పెంచుతుంది. జామపండును ప్రతిరోజు తినడం వల్ల చర్మం యవ్వనంగా మారుతుంది. ఇది చర్మ సౌందర్యాన్ని పెంచేలా చేస్తుంది. జామ పండులో మెగ్నీషియం ఉంటుంది. ఇది మన మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. "రాత్రిపూట ఇలాంటి ఫుడ్ తిన్నారో ముప్పతిప్పలు పడాల్సిందే!" బరువుకు, మధుమేహానికి జామపండుతో చెక్ జామ పండులో ఉండే ఫైబర్ మనం తినడం వల్ల మన కడుపు నిండుగా ఉన్నట్టుగా చేస్తుంది. దీనివల్ల మనం అదనంగా ఎక్కువగా తినకుండా ఉంటాము. ఫలితంగా బరువు తగ్గడానికి జామపండు ఎంతో బాగా దోహదం చేస్తుంది. జామ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది మధుమేహం బారినపడి బాధపడుతున్న వారికి అద్భుతమైన సేఫెస్ట్ పండుగా చెప్పవచ్చు. మధుమేహ బాధితులు ఎలాంటి అనుమానాలు లేకుండా జామపండును తినవచ్చు. జామపండుతో ఈ లాభాలు కూడా ఇక జామపండును తినడం వల్ల మన ఎముకల పుష్టి పెరుగుతుంది. మన మెదడు ఆరోగ్యాన్ని జామ పండు మెరుగుపరుస్తుంది. జామ పండులో ఉండే పోషకాలు మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇందులో ఉండే ఫోలేట్ మన పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

నరాల బలహీనతతో బాధపడేవారు జామ పండ్లు తినడం ఎంతో మంచిది. జామ పండ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. హైబీపీతో పాటు గుండె ఆరోగ్యానికి జామపండు అధిక రక్తపోటుతో బాధపడే వారికి, హై బీపీని తగ్గించడానికి జామపండు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. జామపండు మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జామపండు శీతాకాలంలో మనకు వచ్చే అనేక అనారోగ్య సమస్యలను రాకుండా అడ్డుకుంటుంది. కనుక ఈ సీజన్ లో సూపర్ ఫ్రూట్ జామపండును ప్రతి ఒక్కరు ఎంచక్కా తినేయొచ్చు.



# చలికాలంలో పైనాపిల్ తింటున్నారా?



పైనాపిల్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. పైనాపిల్ లో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. ఇది ఉష్ణ మండల ప్రాంతాలకు చెందిన ఒక రుచికరమైన పండు .తియ్యటి రుచి, వాసన తో ఉండే ఈ పైనాపిల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే పైనాపిల్ చలికాలంలో తినక పోవడమే మంచిది అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీళ్ళు పైనాపిల్ తినొద్దు చలికాలంలో పైనాపిల్ ఎక్కువగా తినొద్దని, ఇది తినడం వల్ల నోరు కొట్టుకుపోయే ప్రమాదం వస్తుందని చెబుతున్నారు. గర్భిణీలు కూడా ప్రెగ్నెన్సీ వచ్చిన తొలి రోజుల్లో పైనాపిల్ ని తినడం మంచిది కాదని, ఇది గర్భస్రావాన్ని పెంచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో చాలా మంది అలర్జీ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు పైనాపిల్ తినడం మంచిది కాదని చెబుతున్నారు. "ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?" ఈ నొప్పులతో పైనాపిల్ తినొద్దు పైనాపిల్ అలర్జీని మరింత పెంచుతుందని ఇందులో ఉండే ఎంజైమ్ లు పెదవులు మందంగా మారడం, నోరు కొట్టుకుపోవడం వంటి దుష్ప్రభావాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. ఇక ఆర్థరైటిస్ తో బాధపడేవారు పైనాపిల్ ను శీతాకాలంలో పొరపాటున కూడా తినకూడదు. ఇది కీళ్లనొప్పులను, ఒళ్ళు నొప్పులను తీవ్రతరం చేస్తుంది. ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ జోలికి పోకండి సైనస్ సమస్యలు శీతాకాలంలోనే ఎక్కువ వేధిస్తాయి. ముక్కు మూసుకుపోవడం, గొంతు నొప్పి రావడం, కఫం సమస్యలు చోటు చేసుకోవడం, పొడి దగ్గు రావడం వంటి ఇబ్బందులు శీతాకాలంలోనే వస్తాయి. ఈ సమస్యలతో బాధపడేవారు పైనాపిల్ అస్సలు తినకూడదు. తింటే సమస్య మరింత జటిలం అవుతుంది. పైనాపిల్ లో ఎక్కువ మొత్తంలో సుక్రోజ్ షుగర్ ఉంటుంది. ఇది త్వరగా జీర్ణం కాదు.

# వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యం?

బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా



అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం, జీవనశైలి, వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి. వారానికి ఎంత బీరు తాగొచ్చు ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్‌తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. "ఊపిరితిత్తులు తేడా రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండి, కిడ్నీలో రాళ్ళు కరిగించడానికిసహాయపడతాయి. బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు: బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# జ్వరం వచ్చినప్పుడు మటన్ తింటున్నారా..?



జ్వరం వచ్చినప్పుడు ఏం తినాలి, ఏం తినకూడదు అన్నది చాలామందికి సందేహం. మటన్ లాంటి మాంసాహారం తినడం వల్ల లాభాలు, నష్టాలు ఏంటో చాలామందికి తెలియదు. సాధారణంగా జ్వరం వచ్చినప్పుడు తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవడం మంచిది. మటన్ లాంటి మాంసాహారం జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అంతేకాకుండా, జ్వరం వల్ల శరీరం బలహీనంగా ఉన్నప్పుడు మాంసం జీర్ణం కావడం కష్టమవుతుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు. కానీ, ఈ విషయంలో ఒక నిర్దిష్ట నియమం లేదు. కొంతమంది వైద్య నిపుణులు జ్వరం తీవ్రత, వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు బట్టి మాంసాహారం తీసుకోవడం గురించి వేర్వేరు సలహాలు ఇస్తారు. ప్రయోజనాలు: మటన్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. జ్వరం వల్ల శరీరం బలహీనపడినప్పుడు, ఈ ప్రోటీన్లు శరీరాన్ని తిరిగి బలోపేతం చేయడానికి సహాయపడతాయి. మటన్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. జ్వరం వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో ఐరన్ శరీరానికి చాలా అవసరం. మటన్‌లో విటమిన్ బి12, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. "చికెన్: కోడి మాంసాన్ని షాపు నుంచి తెచ్చాక కడగకూడదా? వాష్ చేస్తే ప్రమాదమా? మరి ఎలా వండాలి?" నష్టాలు: జ్వరం వచ్చినప్పుడు జీర్ణ వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. మటన్ లాంటి భారీ ఆహారాన్ని జీర్ణించుకోవడం కష్టం కావచ్చు. ఇది జీర్ణ సమస్యలకు దారి తీయవచ్చు. కొంతమందికి మటన్ తినడం వల్ల జ్వరం మరింత పెరగవచ్చు. ఎందుకంటే మటన్ శరీర ఉష్ణోగ్రతను పెంచే గుణం కలిగి ఉంటుంది. మటన్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది.

జ్వరం వచ్చినప్పుడు కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ముగింపు: జ్వరం వచ్చినప్పుడు మటన్ తినాలా వద్దా అనే నిర్ణయం వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు, జ్వరం తీవ్రత, వైద్యుని సలహా ఆధారంగా తీసుకోవాలి. సాధారణంగా తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332